సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 16 జూన్ 2024 పేజీలు 8

## బస్తీల్లో కార్పొరేటర్ పర్యటన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అధికారులతో కలిసి కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ వివిధ బస్తీలలో శనివారం పర్యటించారు. హిమాయత్ నగర్ డివిజన్లోని బగీకాన ,రాజ్ మొహల్లా, విటల్వాడి బస్తీలలో జలమండలి, మున్సిపల్ అధికారులతో కలిసి తిరిగారు. బస్తీల ప్రజలు మిగతా 2లో

### ఆత్మీయ వేడుకలకు

# తెలంగాణ గమ్యస్థానం

- థేమ్స్ తరహాలో మూసీ నది ప్రక్షాళన
- వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనం ప్రారంభోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు
- దేశ, విదేశాల నుంచి 700 ప్రతినిధులు హాజరు



హైదరాబాద్,మేజర్న్యూస్ : ఆత్మీయ వేడుకలకు తెలంగాణ గమ్య స్థానమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనాన్ని హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో మంత్రి ప్రారంభిం చారు. తెలంగాణ టూరిజం, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ 3వ ఎడిషన్, 3వ టీసీఈఐ ఎస్ఐడబ్ల్యూపీసీ గ్లోబల్ 2024 బియాండ్ ఇమాజినేషన్, 7వ టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స 2024 వేడుకలునిర్వహించారు. ఈ వేడుకలు రేపు కూడా జరగనున్నాయి. ఈ మెగా ఈవెంట్లో దేశ, విదేశాల నుంచి 700 మంది ప్రతినిధులు హాజరయ్యారు. లోకల్ ఎకానమీకి ఊతమివ్వడానికి 'వెడ్ ఇన్ ఇండియా', 'వెడ్ ఇన్ తెలంగాణ' ను ప్రోత్సహిం చడం ఈ ఈవెంట్ లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ బడ్జెట్లకు అనుగుణంగా విభిన్న మిగతా 2లో

# హరిత వైభవోత్సవం

### మొక్కలు నాటిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలో సాయి వైభవ్ కాలనీ లో కాలనీ ప్రెసిడెంట్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన హరిత వైభవోత్సవం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాయి బాబా తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సాయి వైభవ్ కాలనీ లో హరిత వైభవోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం చాలా సంతోషకరమని సాయి వైభవ్ కాలనీ ఇక నుండి హరిత వైభవోత్సవం గా విరాజిల్లునని, ఇతర కాలనీ లకు ఆదర్శంగా నిలిచింది అని , రాబోయే రోజులలో కాలనీ మొత్తం పచ్చని మణిహారంగా మారునుందని, ఇంటికి, దేవుడికి ఉపయోగపడే అన్ని రకాల మొక్కలు నాటడం జరిగినది అని , కాలనీ లో ప్రధాన రహదారికిరువైపుల మరియు అంతర్గత రోడ్లలో మొక్కలు నాటడం జరిగినది అని, కాలనీ లో ప్రతి ఒక్కరు బాగసామ్యం అయి మొక్కలు పెట్టి వాటిని పెంచి పెద్ద చేసే బాధ్యత తోసుకోవడం అభినందనియం అని , ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దోహదపడిన కాలనీ ప్రెసిడెంట్ పద్మావతి గారికి మరియు కాలనీ వాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిగతా 2లో

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన మేయర్
- గతంలో కొంతమంది వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడ్డ రోగులు
- మెరుగైన వైద్యసేవలు అందించినప్పుడే మంచి గుర్తింపు
- ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరిస్తా



జవహర్ నగర్, మేజర్న్యూస్ః ప్రభుత్వ వైద్య శాలల డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్ అన్నారు. బాలాజీనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శనివారం ఆమె తనిఖీ చేశారు. అస్పత్రిలోని ఫార్మసీ, ల్యాబ్‌లను పరిశీలించారు. ఆసుపత్రిలో వార్డులలో పర్యటించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. అనంతరం వైద్యులతో సామావేశమై వివరాలు అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా మేయర్ శాంతికోటేష్‌గౌడ్ మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించినప్పుడు వైద్యులు, సిబ్బందికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. గతంలో కొంతమంది వైద్యుల మిగతా 2లో

# ఆత్మీయ వేడుకలకు తెలంగాణ గమ్యస్థానం



**మొదటి పేజీ తరువాయి :**ఎంపికలను అందిస్తుందన్నారు. తెలంగాణ మీ పెళ్లి కలను సాకారం చేసుకోవడానికి కావాల్సినవన్నీ అందిస్తుందని తెలిపారు. సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ మూడో ఎడిషన్‌కు ఆతిథ్యం ఇవ్వడం తెలంగాణకు గర్వకారణమన్నారు. నా ఉత్సుకతతో భారతదేశంలోని ఉత్తమ వివాహ గమ్య స్థానాల కోసం గూగుల్ చేశానన్నారు. ఆ జాబితాలో తెలంగాణ లేదన్నారు. తెలంగాణ కింద పేర్కొన్న గమ్య స్థానాలు కూడా తెలంగాణ చుట్టుపక్కల మాత్రమే ఉన్నాయన్నారు. పెళ్లిళ్ల సీజన్‌లో హైదరాబాద్ చుట్టుపక్కల అన్ని రిసార్ట్‌లు కిక్కిరిసి ఉంటాయన్నారు. హైదరాబాదులో చాలా పెళ్లిళ్లు జరుగుతున్నా తెలంగాణ బయట మాత్రం పెద్ద పెద్ద పెళ్లిళ్లు జరుగుతున్నాయని తెలిపారు. దీనిని మార్చడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఆకర్షణీయమైన వివాహ గమ్యస్థానాలను అభివృద్ధి చేయాలనుకుంటున్నామన్నారు. భారతదేశంలో వెడ్డింగ్‌పై రూ. 20 లక్షల నుంచి అనేక కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. సముద్ర తీరాల కారణంగా గోవా అగ్రస్థానంలో ఉందన్నారు. తెలంగాణకు సముద్ర తీరం లేనప్పటికీ, అలాంటి సామర్థ్యం ఉందని తెలిపారు. మన దగ్గర అతిపెద్ద నదీ ప్రక్క నీటి వనరులు ఉన్నాయన్నారు. శ్రీశైలం నుంచి సోమశిల, నాగార్జున సాగర్ వరకు.. వృక్షజాలం, జంతుజాలంతో నల్లమల అడవులతో కూడిన కృష్ణా నది 160 కిలోమీటర్ల విస్తీర్ణం ఉందన్నారు. భారతదేశంలో సంవత్సరానికి కోటి వివాహాలు జరుగుతున్నాయన్నారు. యూఎస్‌ఏలో 70 బిలియన్ల డాలర్లు మార్కెట్ పరిమాణంతో పోలిస్తే భారతీయ వివాహ మార్కెట్ విలువ 50 మిలియన్ల డాలర్లగా అంచనా వేయబడిందని తెలిపారు. తెలంగాణ గొప్ప సంస్కృతి, చారిత్రక వైభవం, ప్రకృతి సౌందర్యంతో సరికొత్త రాష్ట్రం అన్నారు. ఈ రాష్ట్రం ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు అన్వేషించడానికి వేచి ఉన్న ఒక నిధి అన్నారు. తెలంగాణలోని మూసీ నదిని లండన్ థేమ్స్ నది తరహాలో రూ.70 వేల కోట్లతో అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆళ్ల బలరాం బాబు మాట్లాడుతూ మానవజాతిలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వైభవంగా జరిగిన వివాహాలలో లక్షలాది సంవత్సరాల క్రితం జరిగిన శ్రీనివాస కల్యాణమే గొప్ప ఘట్టానికి నిదర్శనమన్నారు. గొప్ప వివాహాలకు సాక్షిగా నిలిచిన భూమి ఇదన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్‌లో అతిపెద్ద సమావేశ స్థలాలు ఉన్నాయన్నారు. భారతదేశంలో 16 మంది పూల డిజైనర్లు వివాహాల రూపకల్పనలో తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. వివాహ పరిశ్రమ 60 బిలియన్ల పరిశ్రమని, ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఎందుకంటే వాస్తవ అవసరాలకు విరుద్ధంగా మన వద్ద కేవలం 50 శాతం మానవ శక్తి మాత్రమే ఉందన్నారు. యువత ఈ వృత్తిని చేపట్టేలా ప్రోత్సహించేందుకు, తెలంగాణలోని మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే వారికి డెలిగేట్ ఫీజులో 60 శాతం రాయితీ కల్పిస్తున్నామని తెలిపారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించేందుకు స్కాలర్‌షిప్‌లను కూడా పొడిగిస్తున్నామన్నారు. సోమశిల, నాగార్జున సాగర్, వరంగల్ ఇతర ఆకర్షణీయమైన ప్రదేశాలు, ప్రత్యేక జోన్లలో వివాహ గమ్యస్థానాలను అభివృద్ధి చేయడానికి తెలంగాణ టూరిజం ప్రణాళికలను అమలు చేయడానికి ఈ కార్యక్రమంలో చర్చలు జరిగాయి. ఈ ఈవెంట్‌కు సిడ్నీ నుంచి వెండీ ఈఎల్ ఖౌరీ సహా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నిపుణులు హాజరవుతారన్నారు. టెడ్డీ ఇమ్మాన్యుయేల్ (ఫిలిప్పీన్స్), మైఖేల్ రూయిజ్ (ఫిలిప్పీన్స్), బ్రయాన్ టాచీ – మెన్సన్ (ఘనా), రితురాజ్ ఖన్నా (న్యూఢిల్లీ, జయదీప్ మెహతా (అహ్మదాబాద్),మహావీర్ శర్మ (జైపూర్), గుంజన్ సింఘాల్ (జైపూర్) తదితరులు హాజరయ్యారు. 'ఈవెంట్ బజార్'గా పిలువబడే ఎక్స్‌పోలో ముప్పై పైగా స్టాల్స్‌తో గ్రాండ్ డిస్‌ప్లే ఏర్పాటు చేశారు. ఈవెంట్ పరిశ్రమలో ఉన్న విభిన్న ఉత్పత్తులు,సేవలు, అత్యాధునిక ట్రెండ్‌లను ప్రదర్శించింది. ప్యానెల్ చర్చలు, వర్క్‌షాప్‌లు, ఈవెంట్ సేఫ్టీ, టెక్నాలజీ పాత్ర తదితర కీలక అంశాలపై సమాంతర సెషన్‌లు నిర్వహించారు. బిజినెస్ నెట్‌వర్కింగ్ లాంజ్‌లు కూడా ఉంది. దేశంలోని అగ్రశ్రేణి హాస్పిటాలిటీ క్యాటరింగ్ కంపెనీలచే భోజనాలు అందించారు. వినోద్ ప్రదర్శనలు అలరించాయి.వెడ్డింగ్ ప్లానర్‌లు, వెడ్డింగ్ డిజైనర్లు, వెడ్డింగ్ స్టైలిస్ట్‌లు, డెకరేటర్‌లు, ఈవెంట్ మేనేజర్‌లు, ఈవెంట్ ఇండస్ట్రీకి చెందిన ఇతర క్రాఫ్ట్‌లు భారతదేశం,పదికి పైగా ఇతర దేశాల ఆరు వందలకు పైగా ప్రతినిధులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రాజస్థాన్ నుంచి 80 మందికి పైగా, ఆంధ్రప్రదేశ్ నుంచి 50మందికి పైగా ప్రతినిధులు రెండు రోజుల వేడుక కోసం నమోదు చేసుకున్నారు. ప్రశంసలు పొందిన 16 ప్లస్ వెడ్డింగ్ డిజైనర్లు కాన్ఫరెన్స్ హైలైట్ ఈవెంట్‌గా నిలిచే ఇండియన్ ఫ్లోరల్ ఎక్స్‌ట్రావాగాంజాలో ప్రత్యేకమైన టేబుల్‌లను ప్రదర్శించారు. నేషనల్ బాడీ, రీజనల్ బాడీల నుంచి 20కి పైగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్‌ల నుంచి ప్రతినిధులు ఈ కన్వెన్షన్‌కు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, కొల్హాపూర్, ఔరంగాబాద్ నుంచి అసోసియేషన్ల అధ్యక్షులు,కార్యదర్శులు అసోసియేషన్‌లకు ప్రాతినిధ్యం వహించారు. టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డులుఈ వేడుకలలో భాగంగా టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డుల ఏడో ఎడిషన్ 15 జూన్ 2024న సాయంత్రం ఐదు గంటల నుంచి నిర్వహించనున్నారు. ప్రధానంగా రెండు కేటగిరీలలో అవార్డులు ఉన్నాయి. పర్ల్ ఆఫ్ హైదరాబాద్ ఈ అవార్డు తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒక అసాధారణమైన ఈవెంట్ లేదా అచీవర్‌కు ఇవ్వనున్నారు. జెమ్ ఆఫ్ ఇండియా అవార్డు భారతదేశంలోని ఏదైనా ప్రాంతంలో నిర్వహించిన లేదా ప్రదర్శించిన అసాధారణ ఈవెంట్ లేదా అచీవర్‌కు అందించనున్నారు. 'జాడే ఆఫ్ ఇండియా' ఈవెంట్ ఇండస్ట్రీలో పదిహేను ఏళ్లకు పైగా పనిచేసిన ఇండస్ట్రీ లీడర్‌లకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నారు.'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' ఈవెంట్ ఇండస్ట్రీలో ముప్పై ఏళ్లకు పైగా పనిచేసిన ఇండస్ట్రీ లీడర్‌లు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నారు.'కోహ్–ఇ–నూర్ ఆఫ్ ఇండియా' హైదరాబాద్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు, ప్రశంసలు తెచ్చిన ఈవెంట్‌కు ఈవెంట్ మేనేజర్ లేదా కంపెనీకి అత్యున్నత గౌరవం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ డైరెక్టర్ కే నిఖిల, టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, జనరల్ సెక్రటరీ రవి బురా, బిజినెస్ హెడ్ హైటెక్స్ టీజీ శ్రీకాంత్ – బిజినెస్ హెడ్ హైటెక్స్, సాయి శ్రవణ్ మాదిరాజు, కన్వీనర్ ఎస్ఐడబ్ల్యూపీసీ గ్లోబల్ 2024 రామ్ కే ముప్పన, కన్వీనర్ టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 హిరీష్ రెడ్డి, కో–కన్వీనర్ కుమార్ రాజా, కో–కన్వీనర్ సౌరబ్ సురేఖ, కో–కన్వీనర్ సుధాకర్ యారబడి, టీసీఈఐ కో కన్వీనర్, ఎక్సలెన్సీ కౌన్సెల్ జనరల్. కింగ్డమ్ ఆఫ్ లెసోతో ఫౌండర్ ప్రెసిడెంట్ సూరత్ సింగ్ మల్హోత్రా –హిస్,టీసీఈఐ మాజీ అధ్యక్షుడు ప్రతాప్ జడేజా, టీసీఈఐ కోశాధికారి తౌఫిక్ మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : అల్లాపూర్ డివిజన్ పరిధిని శ్రీ వివేకానంద నగర్లో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు వేద పండితులు ఆయనకు ప్రత్యేక ఆశీర్వచనం పలికారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వాహకులు ఆలయ చైర్మన్ పులిగోళ్ళ శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యా సుఖ సంతోషాలతో విలసిల్లాలని స్వామివారిని రమేష్ కోరుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, విట్టల్ రెడ్డి, పుష్పారెడ్డి, నరసింహ యాదవ్, సుంకన్న, భరతమా తదితరులు పాల్గొన్నారు

# బస్తీల్లో కార్పొరేటర్ పర్యటన

**మొదటి పేజీ తరువాయి :**వివిధ సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో అధికారులతో కలిసి అక్కడే సమస్యలను పరిష్కరించారు. బస్తీ వాసులు గార్బేజ్, డ్రైనేజ్, మ్యాన్ హోల్స్ సమస్యలను ఎక్కువగా తెలియజేశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో బస్తీలు మునగకుండా సత్వర చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎంటమాలజీ అధికారులు దోమ నిర్మూలన మందులను విరివిగా పిచికారి చేయాలని ఆదేశించారు. దోమలు పెరగకుండా వీధులను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు సన్యాసిరావు, మహేందర్ రెడ్డి మున్సిపల్ అధికారులు ప్రవీణ్ ,సబితా ,రాము, బస్తీల అధ్యక్షులు వినోద్, పూర్ణచందర్ ,ఫిరోజ్, కాంగ్రెస్ నాయకులు అరుణ్ ,మహేష్, శేఖర్ ,శివ, మల్లికార్జున్, హితేష్ తదితరులు పాల్గొన్నారు

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**మొదటి పేజీ తరువాయి :**నిర్లక్ష్యం కారణంగా రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సేవలందించకుంటే చర్యలు తప్పవన్నారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చదిద్దడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ బింగి లావణ్యసతీష్‌గౌడ్, వైద్యురాలు సుష్మ, ఎండి షౌకత్ ఆలీ, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# హరిత వైభవోత్సవం

**మొదటి పేజీ తరువాయి :**మొక్కలు నాటడం ద్వారా అపార్ట్మెంట్ వాసులు, చుట్టపక్కల కాలనీ ల వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. హరిత వైభవోత్సవం లో భాగంగా రుద్రక్ష, జమ్మి, మారేడు, చింత, సంపెంగ, మామిడి,పనస, తెల్ల నేరేడు, వాటర్ ఆపిల్, మల్బరీ, అవకాడో, నిమ్మ, ఉసిరి వంటి పండ్ల జాతుల మొక్కలను, పూల జాతుల నాటారు.గత ప్రభుత్వం హయాంలో గౌరవ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టి, మన తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని మణిహారంగా మార్చడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్, శ్యామలేట్ శ్రీనివాస్, నారాయణ మరియు సాయి వైభవ్ కాలనీ ప్రెసిడెంట్ రావి పద్మావతి, సెక్రెటరీ సుజిత్ కృష్ణ, ట్రెజరర్ సరస్వతి, సిద్దార్థ, నవీన్ ,పవన్ ,రాజు, సత్యనారాయణ, శర్మ, వేణు,వంశీ, రవి, వైజయంతి, రమ్య మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కుషాయిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గవర్నమెంట్ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ అన్ని రకాల సదుపాయాలను సమకూరుస్తుందని,కుషాయిగూడ పాఠశాలలో ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ఉపాధ్యాయులు,నాయకులు పాల్గొన్నారు..

## వివేకానంద పాఠశాలలో పుస్తకాల దందా....

చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూన్ 15):చేవెళ్లలోని వివేకానంద ఇంటర్నేషనల్ పాఠశాలలో పుస్తకాల దందా నడిపిస్తున్నారని చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మండిపడ్డారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...జీవో నెంబర్ 1 విరుద్ధంగా వివేకానంద ఇంటర్నేషనల్ పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్నారని మండిపడ్డారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా చేస్తుంటే పాఠశాల యాజమాన్యం దురుసుగా వ్యవహరించారని, ఎవరికి పిర్యాదు చేసుకుంటారో చేసుకోండి పాఠశాలలో పుస్తకాలు విక్రయిస్తామని కరాకండిగా యాజమాన్యం చెప్తున్నారని విమర్శించారు. స్థానిక ఎంఈఓ అక్బర్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే తాను 3 గంటలకు వస్తానని పాఠశాల యాజమాన్యంతో కలిసి మాట్లాడదామని ఎంఈఓ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

# ఎపిలో టిడిపి అధికారంలోకి రావడాన్ని హర్షిస్తూ

▶▶ ఇబ్రాహీంపట్నం సింహగిరి లక్ష్మినర్సింహ్మస్వామి ఆలయం నుంచి యాదాద్రి లక్ష్మీ నర్సింహ్మస్వామి పుణ్యక్షేత్రం వరకు దేశం నాయకుల పాదయాత్ర

▶▶ యాత్రలో పాల్గొన్న బక్కని ననరసింహ రవీందర్ ముదిరాజ్, గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడం నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు తెలుగుదేశం నాయకులు యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. సింహగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఇబ్రాహింపట్నం నుండడి ప్రారంభమైన దేశం నాయకుల పాదాయత్ర యాదగిరిగుట్ల శ్రీ లక్ష్మి నరసింహస్వామి పుణ్యక్షేత్రం వరకు సాగంది. టీ. టీడిపి రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో సాగిన ఈ పాదయాత్ర కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బక్కని నరసింహ, కృష్ణమాచారి, బిఎన్‌రె డ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత, తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు రావుల వీరేశం, బిఎన్‌రెడ్డినగర్ తెలుగు యువత అధ్యక్షులు కర్పెంటర్ శ్రీను, బుచ్చయ్య తదితరులు పాల్గొని యాత్రను జయప్రదం చేశారు. ఈ సందర్భంగా బక్కని నరసింహ, కృష్ణమాచారి, గద్దె విజయ్‌నేతలు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపించే దేశం అధినేత చంద్ర బాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. బడుగు బలహీనవర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో పునర్ వైభవం చాటుతుందని వారు ఆకాంక్షించారు. నాలుగవ సారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా దేశం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# టిఎన్జీవో కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ముజీబ్ హుస్సేనీకి అభినందనల వెల్లువ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టిఎన్జీవో) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ముజీబ్ హుస్సేనీకి పలువురు నుంచి అభి నందనలు వెల్లు వెత్తు తున్నాయి. టిఎన్జీవో) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శనివారం టియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ ముజీబ్ హుస్సేనీని కలిసి, పుష్ప గుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర కమిటీ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ని కూడా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సహచరులు ఉన్నత పదవిని చేపట్టడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ అధ్యక్షులు ఎం బి.కృాఎష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 20న 'సప్తపదిలో తోడునీడ' : జీవీఆర్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ఃనాగవ ర్ధని(సంగీతం) -విశ్వనాథ్, కామేశ్వరరావు (కార్టూనిస్టు) - విశ్వ నాథశైలజ, తిరుమ లేశ్వం ́రావు (కళారంగం)-రాజేశ్వరి, కృష్ణ మోహన్ (సైకాలజిస్టు)-జడచర్లసునీత,పి. సునీత(వాయిస్ ఓవర్)-రమేశ్, కుప్పాపద్మిని(టీవీ యాంకర్) -అరుణ్‌కుమార్, ఆర్.సైదులు(జానపద సంగీతం)-శ్రీలక్ష్మి, .....వీరికి సప్తపదిలో తోడునీడ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నారు జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో ఈనెల 20న సాయంత్రం 5 గం.లకు నిర్వహిస్తున్నారు.డా.కేవీరమణాచారి(రిటైర్డ్ ఐఏఎస్), సి.రామకృష్ణ,డా.కుసుమ భోగరాజు,డా.చిల్లారాజశేఖర్‌రెడ్డి, కొండపాక కృష్ణమాచార్యులు,డా.కేవీబీ వసంతరాయులు,డి.శ్రీదేవిలు అతిథులుగా హాజరవుతారని సంస్థ ఛైర్మెన్ గుదిబండి వెంకటరెడ్డి ఈమేరకు తెలిపారు.నీరజ అనకాపల్లి(వ్యాఖ్యానం)అందిస్తారని తెలిపారు. డా.సజని వల్లభనేని డైరెక్టర్ శ్రీకీర్తి నృత్య అకాడమీ శిష్యులచే సంప్రదాయ నృత్యాల సాంస్కృతిక ప్రదర్శన ఉంటుందని జీవీఆర్

# నేడు వ్యాయామ విద్యా కళాశాల దోమలగూడ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవ్యాయామ విద్యా కళాశాల దోమలగూడ హైదరాబాద్ 1973-74 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆదవ ఆత్మీయ సమ్మేళనం ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం గంటలకు దోమలగూడ వ్యాయామ విద్యా కళాశాలలో నిర్వహిస్తున్నట్లు విశ్రాంత వ్యాయామ ఆధ్యాపకుడు, కార్యనిర్వాహక కార్యదర్శి తరునగరి నరసింహ తెలిపారు. 44 సంవత్సరాల తర్వాత మొట్ట మొదటి ఆత్మీయ సమ్మేళనం 2018 జనవరి 7న గురువుల సమక్షంలో శ్రీకారం చుట్టామని, క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం ఆ పరంపరను కొనసాగిస్తు గత సంవత్సరం స్వర్ణోత్సవ వేడుకలు బ్యాచ్ మిత్రుల సౌజన్యంతో సహచర మిత్రుడు చౌదరి ఆతిథ్యంలో విద్యార్థులను సుశిక్షతులను చేసిన గురువుల వారసులను ఆహ్వానించుకొని సత్కరించుకోవడం మా గురువులకు మాకున్న పవిత్ర బంధాన్ని చాటుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 51 సంవత్సరాల క్రితం ట్రైనింగ్ చేసిన 70 వసంతాలు పైబడినా శక్తి ఉడిగిపోలేదని క్రీడా స్ఫూర్తితో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 50 మంది వ్యాయామ ఉపాధ్యాయులుగా ఆధ్యాపకులుగా సుధీర్ఘ కాలం అంకిత భావంతో వృత్తే దైవంగా భావించి అవిశ్రాంతంగా కృషి చేసి ఎందరినో క్రీడా రత్నాలను జాతికి అందించి పదవీ విరమణ చేసిన వారంతా విరమణ ఉద్యోగానికి కానీ వయస్సుకు కాదని, వీరు శిక్షణ పొందిన నాటి మధుర స్మృతులు ఆత్మీయ సమ్మేళనంలో నెమరవేసుకోనున్నారు. గత సంవత్సరం కళాశాలలో స్టేజ్ నిర్మాణానికి ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రాంరెడ్డి మాజీ ప్రిన్సిపాల్ స్వర్గీయ సత్యనారాయణ వారసుడు జెయన్‌టియు రిటర్డ్ ప్రొఫెసర్ డా. గోపికృష్ణ, మరో మాజీ ప్రిన్సిపాల్ స్వర్గియ బాల్‌కిషన్ అబ్బాయి ప్రీతం, మరొక పూజ్య గురువులు స్వర్గీయ రాజిరెడ్డి అల్లుడు డాక్టర్ వెంకట్‌రెడ్డిలు అతిధులుగా ఈ సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. మలిదశలో ఈ సమ్మేళనాలతో కొంత ఉపశమనం లభిస్తుందని సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# యువతలో పెరుగుతున్న షుగర్ వ్యాధి జాతీయ మధుమేహ వ్యాధి వారోత్సవాలు

▶▶ డాక్టర్.కృష్ణరెడ్డి తాడూరి, ▶▶ కన్సల్టెంట్ ఎండోక్రైనాలజిస్ట్ ▶▶ కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : మధుమేహం అనేది ఇన్సులిన్ లోపం వల్ల శరీరంలోని జీవక్రియ అస్తవ్యస్తమైన స్థితి, దీని ఫలితంగా హైపర్గ్లైసీమియా సంబంధిత సమస్యలు ఏర్పడతాయి. టైప్ 1 వంటి వివిధ రకాల మధుమేహం ఉంటుంది. ఇది సాధారణంగా పూర్తి ఇన్సులిన్ లోపం కారణంగా యుక్త వయస్సు లో ఉన్న వారిలో ఈ వ్యాధి పెరుగుతోంది. టైప్ 2 డయాబెటిస్ ఇన్సులిన్ వల్ల వస్తుంది. గర్భధారణ సమయంలో మధుమేహం ప్లాసెంటల్ హార్మోన్ల కారణంగా ఇన్సులిన్ నిరోధకత కారణంగా వస్తుంది.ఇతర రకాల మధుమేహం జన్యుపరమై న కారణాలు, ప్యాంక్రియాస్ సమస్యలు, హార్మోన్ల అదనపు స్థితి ఇతర అరుదైన రకాలు.

భారతదేశంలో మధుమేహం యొక్క ప్రాబల్యం 11.4% గా ఉంది. దాదాపు 10.1 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. యుక్త వయసు ఉన్న వారిలో ఎక్కువగా ప్రభావ చూపుతోంది. ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, కుటుంబ చరిత్ర, వయస్సు, నిశ్చల జీవనశైలి, పిసిఓఎస్ గర్భధారణ మధుమేహం టైప్ 2 డయాబెటిస్కు ముఖ్యమైన ప్రమాద కారకాలు.

మధుమేహం యొక్క లక్షణాలు అస్పష్టంగా ఉంటాయి, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, కిడ్నీ ఫెయిల్యూర్, రెటీనా డ్యామేజ్, న్యూరోపతి, అంగస్తంభన,కాలులో మానని గాయాలు, కాలు తొలిగించడం వంటి మధుమేహ సమస్యల నివారణకు అధిక-ప్రమాద జనాభాలో రక్తంలో చక్కెరలను క్రమం తప్పకుండా పరీక్షించడం చాలా ముఖ్యం. టైప్ 2 డయాబెటిస్కు నిరోధించడానికి ప్రీ-డయాబెటిక్ దశలో ముందస్తు రోగనిర్ధారణ కోసం ప్రజలలో అవగాహన క్రమం తప్పకుండా రక్తంలో గ్లూకోజ్ పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యమైనది. జీవనశైలిలో మార్పులు చేయాలి.

1)జాగింగ్, ఆటల ఆడటం కార్డియాక్ వర్కౌట్ల వంటి మితమైన తీవ్రతతో కూడిన వ్యాయామం.
2) కార్బోహైడ్రేట్లు కొవ్వు పదార్థాలను తగ్గించేటప్పుడు ప్రోటీన్ ఫైబర్ కంటెంట్ను పెంచడం వంటి ఆహార మార్పులు
3) బరువును 5-10% తగ్గిస్తాయి,
4) సరైన నిద్ర 7-9 గంటలు,
5) ఒత్తిడి స్థాయిలను తగ్గించడం
6) ధూమపానానికి దూరంగా ఉండటం.



మధుమేహం ఏర్పడిన తర్వాత, వారికి చికిత్స చేసే వైద్యులను క్రమం తప్పకుండా కలవాలి. వారు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలి. మధుమేహం యొక్క సరైన నియంత్రణ కోసం ఇన్సులిన్లతో పాటు అనేక ఆధునిక మందులు అందుబాటులో ఉన్నాయి. మన జాతీయ సగటు 9.1%కి వ్యతిరేకంగా ఎచ్ బి ఎ1సి 7% లోపు ఉండాలి. ఆసుపత్రిలో చేరడం మధుమేహం సంబంధిత మరణాలను నివారించడానికి జాతీయ ఎచ్ బిఎసి సగటును తగ్గించాల్సిన అవసరం ఉంది.

# కూచిపూడి నృత్యంలో గంధం క్రిష్ణయుక్త అత్యుత్తమ ప్రతిభ

## అవార్డు అందజేసిన అలేఖ్య పుంజాల, మామిడి హరిక్రిష్ణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కూచిపూడి నృత్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కుమారి గంధం క్రిష్ణ యు క్తకు అభినందన పుర స్కారం, అవార్డు దిక్కింది. రవీంద్రభారతిలో జరిగిన నృత్యోత్సవం 2024 కార్యక్రమంలో గంధం క్రిష్ణయుక్త అత్యుత్తమ ప్రతిభ కనబర్చింది. తన నాట్యంతో ఆహుతులను ఆలరించి అబ్బుర పరిచింది. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం ఫార్మర్ రిజిష్ట్రార్, సెంట్రల్ సంగీత నాటక సమితి అవార్డు గ్రహీత అభినయ తపస్వి, తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ డైరక్టర్ మామిడి హరిక్రిష్ణలు కుమారి క్రిష్ణయుక్తను అభినందించి అవార్డును అందజేశారు.

# చికిత్స పొందుతున్న విద్యార్థికి ఉచితంగా బ్లడ్ అందజేసిన చేపూరి శంకరయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరక్త హీనతతో బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేద పదవ తరగతి విద్యార్థికి సామాజిక సేవకులు, మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకరయ్య ఉచితంగా రక్తం అందజేశారు. వనస్థలిపురంలోని తన్వి ఆసుపత్రిలో పదవ తరగతి విద్యార్థిని సంజన రక్త హీనతతో బాధపడుతు చికిత్స పొందుతుంది. ఆసుపత్రి వర్గాలు రక్తం కావాలని అడగడంతో పేద విద్యార్థిని అయిన సంజన తెలిసిన వారి సహాయంతో సామాజిక కార్యకర్త చే పూరి శంకరయ్యకు ఫోన్ ద్వారా విషయాన్ని తెలపడంతో స్పందించిన శంకరయ్య తక్షణమే రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నుంచి ఉచితంగా వారికి బ్లడ్ అందజేశారు. సకాలంలో బ్లడ్ అందజేసిన శంకరయ్య, సిహెచ్. చైతన్య, సాయిలకు కుమారి సంజన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదానంతో మరొకరికి ప్రాణదానం: డాక్టర్ రాహుల్ రెడ్డి

ఎల్ బినగర్: మేజర్ న్యూస్ :రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారికి ప్రాణం కాపాడిన వారం ఐతం అని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ చిన్నమారి రాహుల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తదాన దినోత్సవ సందర్భంగా చైతన్యపురి ప్రాణహిత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఎల్ బినగర్ సంఘం బ్లడ్ బ్యాంకు నిర్వహించిన రక్తదాన శిబిరం కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికీ చాలామందిలో రక్తం దానం చేయడం వల్ల బలహీనపడతారని అపోహలు ఉన్నాయని, రక్తం దానం చేయడం వల్ల మరింత ఆరోగ్యవంతులు అవుతారని అన్నారు. యుక్త వయసులో ఉన్నవారు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ శిబిరంలో దాదాపు 150మంది పాల్గొని రక్త దానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, గిరి యాదవ్, డాక్టర్ గిరి వర్ధన్, డాక్టర్ అలేఖ్య నాయుడు, సిబ్బంది నాగిరెడ్డి, భరత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి సహస్రపై హత్యాచారం చేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షించాలి

**● సహస్ర కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం 25లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలి ● ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్**



హైదరాబాద్ ,మేజర్ న్యూస్: ఆరేళ్ల చిన్నారిపై ఓ కామాందుడు పాశవికంగా అత్యాచారం జరిపి, హత్య చేసిన ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. చిన్నారి సహస్ర పై హత్యాచారం చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని, సహస్ర కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లో జస్టిస్ ఫర్ సహస్ర పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన దంపతులు నెల రోజుల కిందట కాట్నపల్లికి వచ్చి గ్రామ శివారు లోని బియ్యం మిల్లులో హమాలీ కార్మికులుగా పనిలో చేరారు .వారికి ఆరేళ్లు, ఏడు నెలల వయసున్న ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. మిల్లు ఆవరణలోని రేకుల షెడ్డులో నివసిస్తున్నారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం తో షెడ్డు బయట రేకుల కింద పిల్లలతో కలిసి దంపతులు నిద్రించారని ఆ సమయంలో బాధిత కుటుంబం పని చేస్తున్న మిల్లుకు పక్కనున్న మరో మిల్లులో పని చేస్తున్న బిహార్ కు చెందిన ఉన్మాది వినోద్ మాజే (28) ఈ ఘాతుకానికి పాల్పడ్డాట్లు తెలిపారు. రాత్రి 11గంటల సమయంలో నిద్రలో ఉన్న చిన్నారిని నిందితుడు ఎత్తుకెళ్లి తను పని చేస్తున్న మిల్లు వెనకాల ఉన్న కుంట ఒడ్డున ఆఘాయిత్యానికి పాల్పడిన అనంతరం గొంతు నులిమి హత్య చేసినట్లు తెలిపారు. అభం శుభం తెలియని చిన్నారిపై హత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కఠిన చట్టాలు ఉన్న నేపథ్యంలో కూడా ఇలాంటి ఘటనలు జరగడం సిగ్గు చేటు, చట్టాల ను మరింత కఠినతరం చేయాలని,బాధిత చిన్నారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 25లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్,శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, నేతలు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనీల్ కుమార్, వంశీ, బాలు, నాగరాజు, జనసేవా దళ్ సీనియర్ బోధకులు మురళి, సౌమ్య ,కీర్తి, మృణాళిని, దీప్తి, సంధ్య, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యూరోపతి నొప్పి మనిషి జీవనశైలిపై ప్రభావం

హైదరాబాద్, మేజర్అ న్యూస్: అపోలో హాస్పిటల్ డాక్టర్ శ్రీరామ్ న్యూరోపతిక్ నొప్పి జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అపోలో హాస్పిటల్ డాక్టర్ శ్రీరామ్ అన్నారు. ఈ సమస్య శరీరం-మెదడు మధ్య సందేశాలను తీసుకెళ్లే నరాలలో సమస్యగా ప్రారంభమవుతుందన్నారు. ఈ నొప్పి కేంద్ర నాడీ వ్యవస్థ లోపాలు, మధుమేహం ఇతర పరిస్థితుల కారణంగా ఏర్పడుతుందన్నారు. వెన్నుముక, మెదడు భాగాలకు అనుసంధానమైన ప్రాంతంలో ఈ నొప్పి ఎక్కువగా కనిపిస్తుందన్నారు. ఈ నొప్పి చాలా తీవ్రంగా ఉంటుందని, పొడిచనట్లుగా, కాలినట్లుగా, కాల్చినట్లుగా ఉంటుందని అన్నారు. కొన్ని సార్లు కరెంటు షాక్ కొట్టినట్లు, సూదులతో గుచ్చినట్లు ఉంటుందన్నారు. ఈ నొప్పితో బాధపడేవారిని ముట్టుకున్నా చాలా ఇబ్బందికి గురవుతు ంటారన్నారు. దీనినే వైద్యశాస్త్ర పరంగా అలోడినియా అంటారన్నారు. అలడోనియా, హైపరాల్జీసియా అని రెండు రకాలుగా ఇది ఉంటుందని, అలోడినియా సమస్య ఉన్నవారిలో చిన్నపాటి స్పర్శకు ఇబ్బందికి గురవుతారని, జుత్తు దువ్వినా నొప్పిని కలిగి ఉంటారన్నారు. హైపరాల్జిసియాలో అంతర్గతంగా ఉన్న నొప్పిని పెంచుతుందని, చిన్న గాయాలైన తీవ్రమైన నొప్పిని కలిగిస్తుందన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తిమ్మిరి, జలదరింపు, బలహీనత లక్షణాలు ఉంటాయన్నారు. మద్యపానం, మధుమేహం, కేంద్ర నాడీ వ్యవస్థలో తలెత్తే రుగ్మతలు ఇందుకు కారణమని దీనికితోడు కీమోథెరపీ మందులు, గాయం, శస్త్రచికిత్స, కణితుల సైతం నరాల నొప్పికి కారణమవుతాయన్నారు. తగిన విశ్రాంతి తీసుకోవడంతోపాటు వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలన్నారు. ఖచ్చితమైన చికిత్స కోసం వైద్యుడి సలహా ఎంతో మేలని అన్నారు.

# చికిత్స పొందుతున్న మహిళకు ఎల్ఓసి మంజూరు చేయించిన మధు యాష్కి గౌడ్

**బాదితురాలి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రం అందజేత**

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃనరాల బలహీనతతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న మహిళకు ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబందించిన 2 లక్షల యాభై వేల రూపాయల ఎల్.ఓ.సిని టి పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కి గౌడ్ మంజూరు చేయించారు. వనస్థలిపురం డివిజన్ శ్రీకృష్ణనగర్ కాలనీలో నివాసం ఉంటున్న అయితగోని మంగమ్మ కొన్నాళ్లుగా నరాల బలహీనత వ్యాధితో బాధపడుతుంది. ఆమె అనారోగ్యం మరింత క్షీణించడంతో ఇటీవల నిమ్స్ ఆసుపత్రిలో చేరింది. ఆమెకు చికిత్స అందించేందుకు అధిక మొత్తంలో ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. మంగమ్మ కుటుంబ ఆర్థిక ఇబ్బందుల నేపద్యంలో వారు వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్ తో కలిసి టి పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్కు పరిస్తితి వివరించారు. స్పందించిన మధు యాష్కి గౌడ్ జిల్లా మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్బాబు ద్వారా 2లక్షల 50 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఈ మేరకు ఎల్ఓసి పత్రాన్ని మంగమ్మ కుమారుడు గణేష్కు మధు యాష్కి గౌడ్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్, బిఎన్రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, బుడ్డ సత్యనారాయణ, బద్దుల వేణుగోపాల్యాదవ్, కిషోర్గౌడ్, చెన్నగోని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# వల్లీశ్వర్కు ద్వానా పురస్కారం



ముషీరాబాద్ /రవీంద్రభారతి: ప్రముఖ జర్నలిస్ట్ వల్లీశ్వర్ కు సాహితీవేత్త ద్వాదశి నాగేశ్వర శాస్త్రి స్మారక పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం రవీంద్ర భారతిలో జరిగింది. డాక్టర్ కే వీ రమణా చారి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి బైసా దేవదాసు శంకర నారాయణ ద్వాదశి శశికాంత్ హాజరయ్యారు. కిన్నెర రఘురామ్ కార్యక్రమాన్ని సమన్వయము చేశారు. డాక్టర్. ప్రసాద్ పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి- కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి పనిలు వేగవంతంగా పూర్తి చేయాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీ రమణ కాలనీ ఫేస్ 2 లో జిహెచ్ఎంసి నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృఎద్ధి పనుల్లో కాలనీ వాసులు భాగస్వాములు కావాలన్నారు. డివిజన్ పరిధిలోని ఏ కాలనీలో సమస్య ఉన్న తన దృఎష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏమో నాయక్ , వర్క్ ఇన్స్పెక్టర్ బిక్కు నాయక్ , మమతా మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,మేడి మల్లికార్జున్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కజారియా టైల్స్ బజార్ ఓపెనింగ్



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : నాణ్యత కలిగిన టైల్స్ను అందుబాటులోకి తీసుకువచ్చింది కజారియా కంపెనీ. దక్షిణ భారత దేశంలోనే ఎక్కడాలేని విధంగా టైల్స్బజార్ను హయత్ నగర్వార్డెన్రెడ్డి స్కూల్ సమీపంలో శనివారం ఓపెన్ చేశారు. ఈ ఓపెనింగ్ కార్యక్రమానికి కంపెనీ చైర్మన్అశోక్కజారియా జీ, రిషీ కజారియా జీ, చేతన్ కజారియా జీ ముఖ్య అతిథులుగా హాజరు కాగా, డైరెక్టర్భాస్కర్రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన, రిబ్బన్ కటింగ్చేసి టైల్స్ బజార్ను ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా హయత్ నగర్కజారియా బ్రాంచ్ లో భాగమైన ఎస్ఎన్ఎస్ టైల్స్బజార్డైరెక్టర్ భాస్కర్రెడ్డి అక్కడ ఏర్పాటు చేసిన టైల్స్నురించి వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్అశోక్ కజారియా మాట్లాడుతూ ప్రజలకు ఎంతో నాణ్యత కలిగిన టైల్స్ను తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రజలు ఆకట్టుకునే విధంగా టైల్స్ను సిద్ధం చేసి, మార్కెట్లోకి వచ్చాయన్నారు. దక్షిణ భారత్లోనే అతిపెద్ద బజార్ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం రిషీ కజారియా మాట్లాడుతూ కజారియా బ్రాంచ్లను త్వరలోనే ఇండియా మొత్తం విస్తరించనున్నామని తెలిపారు. అనంతరం డైరెక్టర్భాస్కర్రెడ్డి మాట్లాడుతూ కజారియా కంపెనీ వారితో భాగస్వామ్యం పొందడం తన అదృఎష్టమన్నారు. తక్కువ ధరలకే టైల్స్అందుబాటులో ఉన్నాయని, ప్రజలు తమ కంపెనీ టైల్స్ను ఆధరిస్తారని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యాజమాన్య కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృత్యమాల 2024 కార్యక్రమం

**● ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ● కూచిపూడి నృత్యం ఖండంతరాలు దాటింది ● మంత్రి జూపల్లి కృష్ణారావు**

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలుగు నేలపై పుట్టిన కూచిపూడి నృత్యం ఖండాలు దాటి తన ఖ్యాతిని చాటుకుందని తెలంగాణ సాంస్కృతిక శాఖ, ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన శ్రీ సద్గురు శివానంద నృత్యమాల డాన్స్ అకాడమీ, తెలంగాణ భాషా సాంస్కృతిక సంస్థ సారధ్యంలో జరిగిన నృత్యమాల 2024 కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరక్టర్ మామిడి హరిక్రిష్ణ, తెలంగాణ పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం ఫార్మర్ రిజిస్ట్రార్ అలేఖ్య, అభినయ తపస్విని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ కార్యక్రమ నిర్వాహకులు బొంపల్లి సుధీర్ ను మనస్పూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. వారు నిస్వార్ధంగా అహర్నిశలు ఎంతో మంది కళాకారులను కూచిపూడి నృత్యంలో నిష్ణాతులను చేయడంలో కృతజ్ఞులైనారని, వారు గత 38 సంవత్సరాలుగా కూచిపూడి నృత్యంలో అహర్నిశలు శ్రమించి ఎన్నోకష్ట నష్టాలను ఓర్చి పట్టువదలని విక్రమార్కుడిలా నిరంతర శ్రామికుడిలా విద్యను అభ్యసించి అభ్యసించిన విద్యను నిస్వార్ధంగా ఎంతో మంది పిల్లలకు అందించి తన అకుంటిత దీక్షను చాటుకుంటున్న బొంపల్లి సుధీర్రావు అభినందనీయులన్నారు. వారికితెలంగాణ ప్రభుత్వం తరపున అన్ని




విధాల సహాయ సహకారాలు అందించ డానికి ఎల్లవేళలా సిద్దంగా ఉంటామన్నారు. అలేఖ్య పుంజాల మాట్లాడుతూ విద్యార్థుల యొక్క కృషిపట్టుదల అభినందనీయమన్నారు. కూచి పూడి నృత్యాన్ని చదువుతో పాటు ఒక విద్యగా భావించి వారికి ఎల్లవేళలా తోడు ఉండేలా మన సనాతన జీవితంలో భాగస్వామ్యంగా ఉండేలాగా చేయాలని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరక్టర్ మామిడి హరిక్రిష్ణ మాట్లాడుతూ వినూత్నమైన అధ్భుతమైన కూచిపూడి కళాఖండాన్ని ఆవిష్కరించిన గురువులు పూజ్యులు బొంపల్లి సుధీర్రావు అభినందనీయులన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను, అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# ప్రతీ బస్తీలో మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని గోపనపల్లి లోనీ గజానన్ కో-ఆపరేటివ్ సొసైటీ లో ని అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ లో భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. అందుకు వ్యయ ప్రణాళికలు సిద్ధం చేసి త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి గారు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ వాసులు శ్రవణ్ కుమార్,భాను ప్రకాష్,సందీప్, రామ కృష్ణ,నగేష్,కిరణ్,సంపత్, కరుణ,సారంగ ,ప్రసాద్ రావు, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎన్డిపి నాలా నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధి వంగ శంకరమ్మ గార్డెన్స్ నుండి వెంకటేశ్వర హాస్పిటల్ మరియు సింగిరెడ్డి శివారెడ్డి గార్డెన్స్ నుండి ఎం.ఆర్.ఆర్.కాలనీ వరకు జరుగుతున్న ఎస్.ఎన్.డి.పి పనులు అధికారులతో పాటు కాలనీవాసులతో కలిసి శనివారం కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి పర్యటించి పనులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను వంగ మధుసూదన్ రెడ్డి ఆదేశించారు. వర్షాకాలంలో వరదల వల్ల ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని నాలా నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగేలా వర్షాకాలం ఆరంభానికి ముందే పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని చంపాపేట్ డివిజన్ పరిధిలో ఉన్న నాలాను జిహెచ్ఎంసి అధికారులు ప్రజలు ఇబ్బంది కరంగా కాకుండా నాలా లను శుభ్రం చేసి డెసిల్టింగ్ చేయించి సాఫీగా నీరు వెళ్లే విదంగా పూడిక తీయ్యాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎన్.డీ.పీ ఈ.ఈ కృష్ణయ్య, డి.ఈ వెంకట్ కిరణ్ రెడ్డి, జి.హెచ్.ఎం.సి ఏ.ఈ సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, జలమండలి మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు, శ్రీ హరి, ఎస్.ఫ్.ఏ యాదగిరి, ఉదయ్ నగర్ కాలనీ వాసులు విశ్వం, వెను, బూచి రెడ్డి, ఆమర్, నరసింహ, ప్రభాకర్, రామ్ రెడ్డి, సూర్య నాగర్ కాలనీ వాసులు దాస్, రమేష్, భూపల్ రెడ్డి, ఎం.ఆర్.ఆర్ కాలనీ అద్యక్షులు గంగాధర్ రెడ్డి, కాలనీ వాసులు భూపతి రెడ్డి, రాఘవేందర్ రావు, సత్య గౌడ్, వెంకటేష్ పద్మ నగర్ కాలనీ అద్యక్షులు జయవర్ధనే రెడ్డి, బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, ముత్యాల వీర రెడ్డి, శ్రీకాంత్, శ్రీధర్ గౌడ్ మరియు వివిధ కాలనీ సంక్షేమం సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు

### వేదపండిత దంపతులకు తాంబూలాలు అందజేసిన మల్లు భట్టి విక్రమార్క దంపతులు



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క 63 వ జన్మదిన వేడుకలు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో శనివారం ఘనంగా జరిగాయి. తన జన్మదినం సందర్భంగా మల్లు భట్టివిక్రమార్క తన సతీమణి నందిని తోకలసి ప్రజాభవన్ లోఉన్న శ్రీ నల్ల పోచ్చమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్రంలోని వివిధ ఆలయాలకు చెందిన 300 మంది వేదపండిత దంపతులకు పట్టు వస్త్రాలు, తాంబూలాలు, సంభవనాలు అందజేసి ఘనంగా సత్కరించారు. రాజకీయ రంగాలలో తిరుగులేని ప్రజాదరణతో నిండు నూరేళ్ళు ఆనంద, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ పూజ కార్యక్రమంలో స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరా ఆలయం చైర్మన్ మానేపల్లి మురళీకృష్ణ, ప్రముఖ సంఘసేవకులు సంపత్ కుమార్ మురికి, చాణక్య మాధవరం, కొండా కాసి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితులు, అనుచరులు మధ్య ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కేక్ కట్ చేశారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు పుష్పగుచ్ఛలందించి భట్టివిక్రమార్క కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో ప్రేమ, అభిమానంతో వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మిత్రులు, అభిమానులు, అందరికీ పేరు పేరునా భట్టివిక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవార్ల వార్షికోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లో శ్రీ వెంకటే శ్వర స్వామి, శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవార్ల దేవస్థాన తృతీయ వార్షికో త్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవార్ల దేవస్థాన కమిటీ సభ్యులు ఆయనను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారి కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పొగర్త శరభయ్య, దండు అచ్చిబాబు, కమిటీ సభ్యులు లక్ష్మణ్, మల్లేష్, శివ గౌడ్, అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం పలు బస్తీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా ఉన్న పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తాను కృషి చేస్తానని అన్నారు. స్థానికంగా నెలకొన్న ఎలాంటి సమస్యలైనా తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరింస్తామని అన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గొంటీ విక్రమ్ యాదవ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ఓ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జాయింట్ కోఆర్డినేటర్ గోంటి విక్రమ్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూల బొకేను అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ శరత్, నాయకులు కాంగర్మ చారి, ఆటో కార్మికుల సంఘం నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తూ.. మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి, తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల రవీందర్ గౌడ్, గోపాల్ ముదిరాజ్, మెట్టు వెంకటరెడ్డి ,నవీన్ కుర్మా మరియు జర్నలిస్ట్ పూల నాగరాజు ముదిరాజ్.... **కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్**

# బక్రీద్ పండుగకు బలి అవుతున్న దేశీ ఎద్దులు-లేగ దూడలు-గోవులు

● మేం ఏం పాపం చేశాం! బక్రీద్ పండుగ పేరిట తమను అతి కిరాతకంగా వధిస్తున్నారు ● మా మూత్రం-పేడ-పాలు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తాలేదా!!.....

● ఆనాది కాలంగా గోమాతలను పూజించే వాటిని అతి క్రూరంగా వధించడం ఎంత వరకు ధర్మం !!!! ● తమను నిత్యం పూజించే గో సంరక్షకుల్లారా.... కసాయివారినుంచి తమను రక్షించలేరా!!!!!

● దేశంలో గోవధకు అడ్డుకట్టవేయకపోతే-గో వధ నిషేధ చట్టం ఏందుకు....? ● ఆరోగ్యంగా,బలంగానున్న దేశీయ ఏద్దులకు పశు సంవర్థక శాఖ అధికారులు ఒకే చెప్పడం ఎంతవరకు సమంజసం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బక్రీద్ పండుగ వచ్చిందంటేచాలు.... కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే సుమారు మూడు లక్షల మేరకు దేశీ ఏద్దులు, లేగ దూడలు,గోవులను అతి కిరాతకంగా వధిస్తుంటారు. ఈ దృశ్యాన్ని ఏవరైనా మొదటిసారిగా చూస్తే, ఒళ్లు జలదరించిపోతుంది. ఈ దేశీ మూగ జీవిని వధించేటప్పుడు అది చేస్తున్న ఆర్తనాదాలు,గిలగిల కొట్టుకోవడంవంటి దృశ్యం ఒక్కసారిగా చూస్తేచాలు.... అది రోజులపాటు మన మనస్సులనుంచి తొలగిపోదు. అయినా ఈ దేశీ గోవులు ఏ పాపం చేశాయి.... కేవలం ఓ మతానికి చెందిన వారి పండుగకోసం దేశీ గోవులు బలికావల్సిందేనా! అనే సందేహం మూగ ప్రాణులను ప్రేమించేవారిని ప్రశ్నిస్తుంది. అభం శుభం తెలియని మూగ దేశీ గోవులను వధించడంవల్ల, ఏం ప్రయోజనం కలుగుతుంది. అయినా బక్రీద్ పండుగ అంటే అర్థం ఏమిటీ.... బక్రీద్ అంటే మేక .... ఓ మతానికి చెందిన వారు బక్రీద్ పండుగ రోజున చాలా దశాబ్దాలుగా కేవలం మేక పోతును లేదా గొర్రె పోటెళ్ళను ఆయా కుటుంబాలల్లో ఏవరైనా చనిపోతే, వారి పేరిట మేక పోతును,గొర్రె పోట్టెళ్ళను బలి ఇచ్చేవారు. అయితే....."రాను రాను రాజు గుర్రం గాడిద అయినట్లే" గత కొన్ని దశాబ్దాలుగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కావాలనే దేశీ గోవులను,ఏద్దులను,లేగ దూడలను అతి క్రూరంగా వధిస్తున్నారు. దేశంలో గోవధ నిషేధ చట్టం ఉన్నప్పటికి, దర్జాగా దేశంలో దేశీ ఏద్దులు,లేగ దూడలు,గోవులను వధిస్తుండడం ఎంతో సిగ్గుచేటు విషయమని ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి ఆవేదనను వ్యక్తంచేశారు. సంపూర్ణ ఆరోగ్యంగా,బలిష్టంగానున్న దేశీయ ఏద్దులు,లేగ దూడలకు పశు సంవర్థక శాఖ అధికారులు ఏవిధంగా వీటిని వధించేందుకు అనుమతి ఇస్తున్నారని,కసాయివారినుంచి లంచాలు దండుకుని అక్రమంగా రసీదులు ఇస్తూ,దేశీయ గో సంపదను ఈ శాఖ అధికారులు కొల్లగొడుతున్నారని ఆమె తీవ్రంగా విమర్శించారు. దేశీ గోవులవల్ల మానవులందరికి ఎంతో ప్రయోజనాలు ఉప్పటికి,ముస్లీంలు బక్రీద్ పండుగ పేరిట వీటినే అతి క్రూరంగా వధించడం ఏంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. దేశీ ఆవు పాలు,పేడ,మూత్రంవంటివి ఏవరైతే మానవుడు సేవిస్తాడో, ఆ మానవుడు నిత్యం సంపూర్ణ ఆరోగ్యవంతుడుగా మారుతుంటారనేది తర తరాలుగా పూర్వికులు కుండ బద్దలు కొట్టి చెబుతుంటారు. ప్రధానంగా బక్రీద్ పండుగ వచ్చిందంటే చాలు హైదరాబాద్ పాత నగరం అంతా దేశీ ఏద్దులు,లేగ దూడలు మరికొన్ని ఆవులు పెద్ద గుంపులు గుంపులుగా పాతబస్తీ రోడ్లమీద దర్శనమిస్తుంటాయి. ఆనాది కాలంగా భారతదేశంలోని హిందూవులు గోమాతలను,దేశీ ఏద్దులను,లేగ దూడలను ఎంతో భక్తిభావంతో పూజిస్తుంటారు. ఆలాంటి దేశంలోనే గత నాలుగు దశాబ్దాలుగా వీటిని అతి క్రూరంగా వధించే దుష్ట సంస్కృతి ప్రారంభం అయింది. ఈ సంస్కృతి నేడు ఏంతవరకు చేరిందంటే, దేశీ ఆవు,దేశీ ఏద్దు,దేశీ లేగ దూడను వధించి,వాటి మాంసంను తింటేనే ఓ మతానికి చెందిన వారికి నిద్రపట్టనట్లుగా మారింది. ఈ దుష్ట సాంప్రదాయం అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత దే శీ గో సంపదమీద ప్రతీకారం అప్పటినుంచియే ప్రారంభం అయింది. గోమాతలో ముక్కోటి దేవతలు కొలువై ఉంటారనేది అనాదిగా వస్తున్నా ఆచారం.హిందూవులకు గోవులమీద పూర్తి నమ్మకం.... అయినా మూగ ప్రాణుల్లో సాక్షాత్తూ దేవుడితో సమానంగా పూజించేది,పూజింపబడేది కేవలం గోమాత ఒక్కటే. ఈ సాంప్రదాయం కొన్ని శతాబ్దాలక్రితం పుట్టిందికాదు సుమా.... అక్షరాల చాలా యుగాలుగా భారతదేశం గోమాతలకు పుట్టినిల్లు, హిందూవులచేత ఎంతో భక్తిభావంతో పూజించబడే ఏకైన మూగ జంతువు దేశీ గోవులు. ఆలాంటి దేశంలో నేడు తయారయిందంటే ప్రతి ఏటా బక్రీద్ పండుగ వచ్చిందంటేచాలు జంట నగరంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో సుమారు రెండు లక్షలకుపైగా దేశీయ ఏద్దులు,లేగ దూడలు ఓ మతం వారిచేతిలో అతి కిరాతకంగా మృత్యువు ఓడిలోకి చేరుతున్నాయి. వాస్తవానికి అనాది కాలంగా భారతదేశం గో సంపదకు పుట్టినిల్లు కావడమేగాక, వేదాలు,దేవతలు,మహర్షులు పుట్టిన నేల ఇది. అంతేగాక అనాది కాలంనుంచికూడా హిందూవులు గోవులను ఎంతో భక్తిభావంతో ప్రత్యేకంగా పూజించేవారు. ఆనాడు ద్వాపర యుగంలో సాక్షాత్తూ శ్రీకృష్ణ భగవానుడే,గోవులను ఎంతో అప్యాయంగా పూజించడమేగాక, వాటి ఆలనా,పాలనను ఎంతో శ్రద్ధ భక్తితో చూసుకునేవారు. సాక్షాత్తూ భూ మండలానికే అధిపతి అయిన శ్రీకృష్ణ భగవానుడుద్వారా ప్రత్యేక పూజలు అందుకున్న గోవులకు నేడు ఏంతటి దౌర్భాగ్యం పట్టింది. ఆనాడు గ్రామాల్లో ప్రతి ఇంటి పేరట్లు అన్ని దేశీ గోవులతో నిత్యం కళకళలాడేది. ఆనాటినుంచికూడా గోవుల పాలు,మూత్రంకు ఎంతో ఆదరణ ఉండేది. "రాను రాను రాజు గుర్రం గాడిద అయినట్లే" అనే చందంగా దేశీ గోవులపై భారతదేశం అంతటా ప్రతి రోజు సుమారు 10వేల వరకు దేశీ ఆవులు,ఏద్దులు,లేగ దూడలు బలిఅవుతున్నట్లు గో ప్రేమికులు,గో సంరక్షకులు, మూగ ప్రాణులను ప్రేమించేవారు పేర్కొంటున్నారు. గత చాలా ఏళ్లుగా దేశాన్ని ఏలిన ప్రభుత్వాలు మైనార్టీల ఓటు బ్యాంకును పొంచేందుకుగాను, అప్పటి కేంద్ర ప్రభుత్వం " గోవధ నిషేధ చట్టం"ను తీసుకువచ్చినప్పటికి,వాటిని అమలులో ఉన్నప్పటికి,ఈ చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా వహించడమేగాక, పోలీసులుకూడ ప్రేక్షక పాత్రను పోషిస్తున్నాయని గో ప్రేమికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. గత 30 ఏళ్ళనుంచి యధేచ్ఛగా దేశీయ గోవులను బక్రీద్ పండుగ పేరిట వధించడం ప్రారంభం అయిందని గో మాత భక్తులు చెబుతున్నారు. గత నాలుగు దశాబ్దాలకు పూర్వం కేవలం నల్లగా ఉండె బర్రెలను వధించేవారు. ఏప్పుడైతే అయోధ్యలో బాబ్రీ మజీద్ కూల్చివేత సంఘటన జరిగిందో, అప్పటినుంచి దేశంలోని పలు రాష్ట్రాల్లో దేశీయ గోవుల వధ సంస్కృతి ప్రారంభం అయిందని గోమాత భక్తులు ఆరోపిస్తున్నారు. . ఓవైపు దేశంలో తరచుగా కరువు,కాటకాలు సంభవించడం.....దీనికితోడు వ్యవసాయంకోసం పొలాలను దున్నేందుకు తమవద్దనున్న దేశీయ గోవులను రైతులు సంతల్లోకి తీసుకెళ్ళి కసాయివారికి అంతో,ఇంతో డబ్బులకు అమ్ముకోవడం ప్రారంభం అయింది. వాస్తవానికి దేశీ గోవులు,ఏద్దులు,లేగ దూడలు అధికంగా తెలంగాణ,పశ్చిమ బెంగాల్,కాశ్మీర్,కేరళ,మణిపూర్,మహరాష్ట్ర,తమిళనాడు,కర్ణాటక,బీహర్,ఢిల్లీ రాష్ట్రాల్లో అత్యధికంగా, అల్పంగా అస్సాం,ఢిల్లీ,ఒరిస్సా,మిజోరం, త్రిపుర,నాగాలాండ్ తదితర రాష్ట్రాల్లో గోవధ కొనసాగుతున్నట్లు గో ప్రేమికులద్వారా తీవ్ర విమర్శలు వినవస్తున్నాయి.

**ఓ మతం వారు దేశీ గోవులను పూజిస్తారూ....మరో మతంవారు అతి కిరాతకంగా వధిస్తారూ.....**

భారతదేశం భిన్న మతాలకు,కులాలకు,విభిన్న సంస్కృతులకు,సంప్రాదాయలకు నిలయంగా భాసిల్లే ఈ దేశంలో అనాదిగా హిందూ మతానికి చెందిన వారు దేశీయ గోవులను పూజిస్తే....ముస్లీంలతోపాటు కొన్ని ప్రాంతాల్లో క్రైస్తవులుకూడ గోవులను వధించి,వాటి మాంసాన్ని ఎంతో ఇష్టంతో భుజిస్తుంటారు. దేశీయ గోవును అతి కిరాతకంగా వధిస్తుంటారు. ఇది భారతదేశానికే ఎంతో అవమానకరం. భారతదేశం వేలాది సంవత్సరాలుగా వేదాలకు,మహాత్ములకు,మహర్షులకు పుట్టినిల్లుగా పిలువబడ్డ దేశంలో గో సంపద రానురాను భారీగా తగ్గుముఖం పడుతుందంటే భారతదేశం సిగ్గుతో తలదించుకునే దుస్థితి నెలకుంది. ఇదిలా ఉండగా ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదిత్య యోగినాథ్ ప్రత్యేకంగా తన రాష్ట్రంలో గోవధమీద నిషేదం విధించడమేగాక, నిషేధ చట్టాన్ని ఎంతో పకడ్బందిగా పోలీసులచేత అమలు చేస్తున్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో అయితే,గోవధ నిషేధ చట్టం జాన్తనహీ....ఏవరెన్ని నిబంధనలు విధించిన తాముమాత్రం దేశీయ ప్రాణులను వధించి తీరుతామంటూ రాష్ట్ర ప్రభుత్వానికే సవాల్ విసురుతున్నారని సంఘ సేవకుడు హరిసింగ్ ఆరోపించారు.. అయినా రాష్ట్ర ప్రభుత్వంకూడ వీటిమీద ఏమాత్రం స్పందించకుండా ప్రతి ఏటా కేవలం బక్రీద్ పండుగ 18 రోజులు ఉందంటే, జంట నగరం,శివారు ప్రాంతాల్లో పోలీస్ చెక్ పోస్టులను ఏర్పాటుచేసి,చేతులుదులుపుకుంది తప్పా, ఈ చెక్ పోస్టులవల్ల ఏలాంటి ఉపయోగం లేకుండా పోయిందని గో భక్తులనుంచి తీవ్ర విమర్శలు వినవస్తున్నాయి. వాస్తవానికి బక్రీద్ పండుగకు 45 రోజులకుముందే,కసాయివారు సుదూర ప్రాంతాల్లో నిర్వహించే పశువుల సంతలనుంచి దేశీ ఏద్దులను,గేదేలను రైతులనుంచి నేరుగా కొనుగోలు చేసుకుని జంట నగరం,శివారు ప్రాంతాల్లోకి తరలించారు. ఇప్పటికి జంట నగరాలు,నగర శివారు ప్రాంతాల్లోనే సుమారు లక్షకుపైగా దేశీయ ఏద్దులు,గేదేలు బహిరంగంగా రోడ్లమీద జోరుగా అమ్మకాలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా పాత బస్తీలోనే అధికంగా దేశీ ఏద్దులు,లేగ దూడలతోపాటు ఇందులోనే కొన్ని గోవులుకూడ ఉన్నట్లు తెలిసింది. ప్రధానంగా దేశీ ఏద్దులు,లేగ దూడలు పాత బస్తీతోపాటు హైదరాబాద్ ఎం.పి. నివసిస్తున్న శాస్త్రిపురంలోకూడ కొన్ని వేలవరకు నిలువ ఉంచి, అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు గో ప్రేమికులు తెలిపారు. ఈ విషయంలో స్థానిక పోలీసులుమాత్రం వీటిని ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం నామ్ కే వాస్తేగా చెక్ పోస్టులవద్ద విధులు నిర్వహిస్తున్నారుతప్పా, అక్రమంగా రోడ్లమీద నిల్వ ఉంచిన దేశీయ ఏద్దులు,గేదేలను రక్షించడంలో ఏమాత్రం తగిన దృష్టిని కేంద్రీకరించడంలేదు.

**బక్రీద్ పండుగ అంటే దేశీయ గోవులను వధించడమేనా.....?**

వాస్తవానికి దేశానికి స్వాతంత్ర్యం రాకముందునుంచి ముస్లీంలు బక్రీద్ పండుగను అప్పట్లో కేవలం ఏడాదికాలం వయస్సు పైగల పోట్టేళ్లు,మేక పోతులను మాత్రమే పండుగ రోజున ఆయా కుటుంబంలోని పెద్దలు చనిపోతే,వారి పేరిట వారి ఆత్మ శాంతికోసం ఈ జంతువులను బలి ఇచ్చేవారు. ఆలా ప్రారంభం అయిన బక్రీద్ పండుగ గత మూడు దశాబ్దాలనుంచి దశలవారిగా బక్రీద్ పండుగ అంటే దేశీ గోవులను అతి కిరాతకంగా వధించడమే బక్రీద్ పండుగగా మారింది. ముస్లీం మతానికి చెందిన వారు కేవలం దేశీయ గోవులను ఏందుకు వధిస్తున్నారంటే, హిందూవులు ఎంతో శ్రద్ధ,భక్తితో దేశీయ గోవులను పూజిస్తున్నందునే, బక్రీద్ పండుగ రోజున ముస్లీం మతానికి చెందిన వారు నిర్భయంగా, దేశీయ గోవులను అతి కిరాతకంగా వధిస్తున్నాప్పటికి, స్థానిక పోలీసులుగాని,రాష్ట్ర ప్రభుత్వంగాని ఏమాత్రం పట్టించుకోకపోవడం ఎంతో సిగ్గుచేటు. ప్రతి ఏటా బక్రీద్ పండుగ రోజునే కాకుండ మామూలు రోజుల్లోకూడ కసాయివారు నిత్యం దేశీయ గోవులను వధిస్తూ అధికంగా లాభాలను గడిస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి..

**అటు రైతులు- కసాయివాళ్లు- ఇటు పోలీసులు-గో ప్రేమికులమధ్య నలిగి అతి కిరాతకంగా వధించబడిపోతున్న దేశీయ గోవులు.....** పూర్వ జన్మలో తామేమి పాపం చేశామో..... తమ కర్మ ఇలా రాసిపెట్టిందా.... అనే సందేహం దేశీ గోవుల్లో నెలకుంది. ఏందుకంటారా.... తాము దేశీ గోవులుగా పుట్టినందుకు ఎంతో సంతోషించాము....కాని తాము కాస్త పెద్ద గయ్యాక తెలిసింది. తమను డబ్బుకోసం సంతలో కసాయివారికి అమ్మి,వారిచేత అతి కిరాతకంగా వధించబడుతుందని తాము కలలోకూడ అనుకోలేదు. హిందూవులచేత పూజించబడే తమను అతి కిరాతకంగా కత్తులతో వధిస్తుంటే.... తమను



రక్షించేవారే కరువయ్యారంటూ దేశీయ గోవులు తమలో తామే రోదనపడుతున్నాయి. తమ ముంగిటే ఒకరి తర్వాత మరోకరు అతి కిరాతకంగా కసాయివారి కత్తులకు బలికావల్సిన దుస్థితి తమకు దక్కిందని దేశీయ మూగజీవులు వాపోతున్నాయి. పంట పొలాల్లో,అడవుల్లో,మైనాదాల్లో ఎంతో హాయిగా,ఎంతో ఉత్సాహంతో గంతులువేస్తూ బ్రతుకు జీవనం కొనసాగిస్తున్న తమను పెంచిపోషిస్తున్న రైతే లే తమ పాలిట శాపంగా మారి,డబ్బులకోసం తమను సంతలో సంతలో కసాయివారికి అమ్మడంతో వారి చేతిలో తాము అతి కిరాతకంగా బలిఅయ్యే దుస్థితి నెలకుంది. తమ సంతతి అంతరించడానికి,తాము కసాయివారి చేతిలో అతి క్రూరంగా వధించబడడానికి రైతులు....కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు.....గో సంరక్ష కులు..... ఏందుకంటారా.... కరువు,కాటకాలు,ఆర్థిక ఇబ్బందులవల్ల రైతులు.... దేశంలో గోవధ నిషేధ చట్టం అమలులో ఉన్నప్పటికి, వాటిని పకడ్బందిగా అమలు చేయవల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలమీద ఉన్నప్పటికి, ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం.... గో సంరక్షకులు కేవలం బక్రీద్ పండుగ సమయంలోనే అక్కడక్కడ కసాయివారిని అడ్డుకుని కేవలం కొన్ని వందల మేరకే గోవులను కాపాడి,గోశాలలకు తరలిస్తున్నారు. ఒకవేళ గోవులపట్ల ఏమాత్రం భక్తి,శ్రద్ధ ఉంటే,గో ప్రేమికులు,గో సంరక్షకులు,హిందూ బంధువులు,మూగ ప్రాణుల సంరక్షకులంతా ఏకమై డబ్బులు సమకూర్చుకుని,నేరుగా గోవులను అమ్ముతున్న సంతలకువెళ్ళి,రైతులనుంచి నేరుగా వీటిని కొనుగోలు చేస్తే, కసాయివారు గోవులను కొనుగోలు చేయడానికి ఏమాత్రం ఆస్కారం కలుగదు. దేశీయ గోవులు వారి చేతిలో అతి క్రూరంగా వధించబడడానికి ఏలాంటి ఆస్కారం కలుగదు. అయితే ఇలాంటివైపు దృష్టిని కేంద్రీకరించకపోవడంవల్లనే, ప్రతి ఏటా రాష్ట్ర రాజధానిలోని గ్రేటర్ హైదరాబాద్ నగరం ప్రాంతాల్లోనే సుమారు రెండు లక్షల మేరకు దేశీయ ఏద్దులు,లేగ దూడలు,ఆవులు వధించబడుతుండడం ఎంతో సిగ్గుచేటని ప్రముఖ సంఘ సేవకురాలు,గో ప్రేమికురాలు సి.ఆర్. స్వరూపారాణి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. హిందూవులం.... గో సంరక్షకులం,గోమాత సేవకులం అంటూ డబ్బ కొట్టుకోవడంవల్ల చేతులారా గో సంపదను నాశనం పట్టిస్తున్న దౌర్భాగ్యం ముమ్మాటికి హిందూవులదే. ఏందుకంటారా.... గోవులను అమ్మే రైతులు హిందూవులు కావడం,రైతుల ఆర్థిక పరిస్థితులు సరిగ్గాలేక,కరువు,కాటకాలవల్ల గోవులను సంతల్లోకి తీసుకెళ్ళి కసాయికి అమ్ముతున్నప్పుడు, వాటిని తమ సొంత డబ్బులతో ధైర్యంచేసి,ముందుకువచ్చి,కసాయివారి చేతిలో పడకుండా ఉండేందుకు గో ప్రేమికులు,గో సంరక్షకులు ముందుకురాకపోవడం ఎంతో శోచనీయం. ఇప్పటికే దేశం అంతటా రోజు రోజుకు దేశీ గోవుల సంపద అంతరించిపోతున్నాయి. ఇప్పటికైనా హిందూవుల్లారా....గో ప్రేమికుల్లారా....గో సంరక్షకుల్లారా.... తమవద్దనున్న అక్రమ సంపాదనను కనీసం దేశీయ గోవుల కొనుగోలుకైనం ఖర్చుచేస్తే, ఎంతో పుణ్యంతోపాటు మీ కుటుంబాలు సుఖ,శాంతులతో,ఆయురారోగ్యాలతో,గోమాత ఆశీస్సులు ఎంతో పుష్కలంగా లభిస్తాయి. డబ్బులకోసం రైతులు తమవద్దనున్న గోవులను అమ్ముకుంటే, ఆ కుటుంబాలు ఏమాత్రం బాగుపడవని,మరింత దారిద్ర్యం,ఆశాంతికి గురిఅవుతుందని మహిళా మండలి నాయకురాలు,ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్. స్వరూపారాణి ఆరోపించారు. . ఒక్క గోవును కాపాడితే,ముక్కోటి దేవతలను కాపాడినట్లు అవుతుందని,గోవులో ముక్కోటి దేవతలు కొలువై ఉన్న విషయం హిందూవులందరికి తెలిసిన విషయం కావడంవల్ల,ప్రతి హిందూవు,గో ప్రేమికులు స్వచ్ఛంధంగా చందాలువేసుకుని,సంతల్లోకివెళ్ళి రైతులనుంచి గోవులను కొనుగోలుచేసి,గోశాలలకు తరలిస్తే,దేశీయ గో సంపదను కాపాడినట్లు అవుతుందని సి.ఆర్. స్వరూపారాణి విజ్ఞప్తి చేస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేయడంతప్పా,వాటిని పకడ్బందిగా అమలు చేయడంలోమాత్రం ఏమాత్రం శ్రద్ధ చూపకపోవడంవల్లనే,నేడు దేశమంతటా దేశీయ గోవులు కసాయివారి చేతిలో అతి క్రూరంగా వధించబడే దుస్థితి నెలకొంది. ఈ సంస్కృతికి శాంతియుత మార్గంలోనే అడ్డుకట్ట వేయవల్సిన అవసరం ఎంతో ఉంది. ఏమాత్రం పంతాలకు,పట్టింపులకు దిగితే, చివరికి మనమధ్య నలిగిపోయేది దేశీయ గోవులే అన్న వాస్తవాన్ని మర్చిపోవద్దని సి.ఆర్.స్వరూపరాణి అభిప్రాయపడుతున్నారు.



# డాలర్ బ్రాండ్ అంబాసిడర్‌గా సూపర్ స్టార్ మహేష్ బాబు

## – ఔటర్ వేర్, ఇన్నర్ వేర్‌లో అత్యంత విశ్వసనీయ పేర్లలో ఒకటి – 2027 నాటికి దక్షిణదిలో యాభై బ్రాండ్ అవుట్‌లెట్ లే లక్ష్యం – 2024 – 25లో యాభై శాతం అమ్మకాలు కూడా..




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత్‌లో ఔటర్ వేర్, ఇన్నర్ వేర్ వ్యాపారంలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్ 'డాలర్' దక్షిణాది మార్కెట్ కోసం బ్రాండ్ అంబాసిడర్‌గా సూపర్ స్టార్ మహేష్ బాబును నియమించుకుంది. డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను1972లో భవానీ టెక్స్‌టైల్స్ పేరుతో దిన్ దయాల్ గుప్తా ప్రారంభించారు. భారత్‌లో ఈ బ్రాండె 15 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఈ ఏడాది గ్రూప్ 11 నుంచి 12 శాతం వృాఎద్ధిని లక్ష్యంగా చేసుకుంది. సౌత్ ఇండియా స్ట్రాటజీలో భాగంగా డాలర్ ఇండస్ట్రీస్ ప్రస్తుత సంవత్సరంతో పోలిస్తే దక్షిణాది మార్కెట్ నుంచి దాదావు 50 శాతం అమ్మకాల వృాఎద్ధిని లక్ష్యంగా చేసుకుంది.

ఈ సందర్భంగా డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ గుప్తా మాట్లాడుతూ దక్షిణాది మార్కెట్ల నుంచి మా ఉత్పత్తులకు మంచి స్పందన వస్తుందన్నారు. డాలర్ ఎప్పుడు సరసమైన ధరలకే నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందజేస్తుందని తెలిపారు. ఈ మార్కెట్లలో మా అమ్మకాల పెరుగుదల స్పష్టంగా కనిపిస్తుందన్నారు. మా దేశీయ విక్రయాలు ఇటీవల ఈ మార్కెట్ల నుంచి పెరిగాయన్నారు. దాదావు 8 శాతం వద్ద ఉన్నాయన్నారు. మహేష్ బాబు దక్షిణాది మార్కెట్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటంతో.. మా బ్రాండ్ ప్రాముఖ్యతను, అమ్మకాలను మరింత పెంచడానికి ఉత్ప్రేరకంగా పని చేస్తుందన్నారు. దక్షిణాది మార్కెట్ నుంచి మా దేశీయ ఆదాయంలో 20 శాతం సంపాదించాలన్నది లక్ష్యమన్నారు.

కోల్‌కతా, లూథియానా, తిరువూర్, న్యూఢిల్లీలో డాలర్ ఇండస్ట్రీస్ తయారీ యూనిట్లు కలవన్నారు. ఎఫ్వై26 నాటికి 2000 కోట్ల రూపాయల ఆదాయాన్ని చేరుకోవాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. ఈ ఆదాయం సాధించడానికి తిరువూర్ లోని స్పిన్నింగ్ యూనిట్ సామర్థ్యాన్ని 22000 స్పిండిల్స్ నుంచి 42000 స్పిండిల్స్ కు పెంచడానికి 2021 సంవత్సరంలో కంపెనీ ఇప్పటికే ఒక కాపెక్స్ ను ప్రకటించిందన్నారు. అతి త్వరలో అదనవు ఉత్పత్తి సామర్థ్యం ప్రారంభమవుతుందని తెలిపారు.

తిరువూర్ అల్లిన వస్తువుల పరిశ్రమకు కేంద్రంగా ఉందన్నారు. ఉత్పత్తుల విక్రయం, పంపిణీ పరంగా కంపెనీకి దక్షిణాది మార్కెట్‌లో మాతో చాలా మంది డీలర్‌లు ఉన్నారన్నారు. దక్షిణాది మార్కెట్‌లో మా అమ్మకాలను పెంపొందించడం కోసం ఇటీవల మా ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్ లక్ష్యాన్ని ప్రారంభించామన్నారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ 2019లో కర్ణాటకలో ప్రారంభించబడిందని పేర్కొన్నారు. ఇక్కడ స్పందన ఎంతగానో ఆకట్టుకుందన్నారు. అదే మోడల్‌ను పాన్ ఇండియా స్థాయిలో దశలవారీగా అమలు చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ బినయ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ డాలర్ ఇండస్ట్రీస్ మా పోర్ట్‌ఫోలియోలో డిమాండ్‌ను ఎదుర్కొంటోందని తెలిపారు. ఈ సానుకూల ధోరణి భవిష్యత్తులో మనం కోరుకున్న టాప్‌లైన్,బాటమ్–లైన్ వృాఎద్ధిని సాధించడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. రాబోయే మూడేళ్లలో దక్షిణాది మార్కెట్‌లో 50 ప్రత్యేక బ్రాండ్ అవుట్‌లెట్‌లను ప్రారంభించనున్నామని పేర్కొన్నారు.

అనేక రకాల డాలర్ ఉత్పత్తులు ఆరు కేటగిరీలో విస్తరించి ఉన్నాయన్నారు. అవి మెన్, ఉమెన్, జూనియర్, ఆల్వేస్, థర్మల్స్,ప్రొటెక్ట్ అన్నారు. బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ డాలర్ మెన్ కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారన్నారు. డాలర్తో ఆయన అనుబంధం 14 ఏళ్లు కు పైగా ఉందన్నారు. నటి యామీ గౌతమ్ డాలర్ ఉమెన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారన్నారు. నటుడు సైఫ్ అలీ ఖాన్ డాలర్ ఆల్వేస్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారని తెలిపారు.

అభివృాఎద్ధి చెందుతున్న స్పెసిఫికేషన్‌లు, డిమాండ్ లకు అనుగుణంగా కొత్త డిజైన్‌లు, నాణ్యమైన ఉత్పత్తులను పరిచయం చేయడం ద్వారా డాలర్ వృాఎద్ధి స్థిరంగా ఉంటుందన్నారు. కంపెనీ వృాఎద్ధిలో బ్రాండ్ లాయల్టీ కూడా ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. డాలర్ పర్యావరణ అనుకూలమైన ఉత్పత్తి మార్గాలను విశ్వసిస్తుందని తెలిపారు. సున్నా–ఉత్సర్గ సాంకేతికతను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. కంపెనీ గ్రీన్ మిషన్లో భాగంగా ప్రస్తుతం ఉన్న 6 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఇప్పటికే వాడుకలో ఉండగా మరో 2మెగావాట్ల యూనిట్ కూడా వ్యవస్థాపించబడి, ప్రభుత్వ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉంది, దీని ద్వారా 8 మెగావాట్లకు పెంచుతున్నామని తెలిపారు.

డాలర్ ఇండస్ట్రీస్ గురించి

భారతదేశంలో టాప్ హోజరీ, గార్మెంట్ తయారీ దిగ్గజాలలో అగ్రస్థానంలో ఉంది. ప్రాథమిక దుస్తులు నుంచి బయటి దుస్తులు వరకు అల్లిన వస్త్రాల మొత్తం శ్రేణిని కవర్ చేస్తుంది. దీని విజయం వెనుక వ్యాపార పరివర్తన, అంకితభావం, ధైర్యం ఉన్నాయి. గ్లోబలైజ్డ్ ప్రపంచం డిమాండ్ అవసరాలపై, కస్టమర్ సంతృాఎప్తిపై ఎల్లప్పుడూ దృాఎష్టి ఉంటుంది. అధునాతన నాణ్యత ఉత్పత్తుల ద్వారా,డాలర్ ఖర్చు, నాణ్యత, ఉత్పాదకతలో ప్రపంచ శ్రేష్ఠతను సాధించడంపై దృాఎష్టి సారించింది. డాలర్ ప్రవేశపెట్టిన స్టైల్స్ ఎల్లప్పుడూ తాజా ఫ్యాషన్‌కు అనుగుణంగా ఉంటాయి.

అత్యుత్తమ నాణ్యతతో డాలర్ వినియోగదారుల మద్దతు కూడగట్టుకుంది. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది సంతృాఎప్తి చెందిన వినియోగదారులు కలరు. కంపెనీ పాన్–ఇండియా ఉనికిని కలిగి ఉంది. యూఏఈ, ఒమన్, జోర్డాన్, ఖతార్, కువైట్, బహ్రెయిన్,యెమెన్, ఇరాక్, నేపాల్, సూడాన్ వంటి దేశాల్లో కలదు. గత కొన్ని సంవత్సరాలుగా విదేశాలలో తన మార్కెట్‌ను విస్తరించింది. కంపెనీ కొన్ని సంవత్సరాల క్రితం ఎన్‌ఎస్‌ఈ, బీఎస్‌ఈలో కూడా జాబితా చేయబడింది. డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వ్యవస్థీకృాఎత విభాగంలో మొత్తం మార్కెట్ వాటాలో 15 శాతం కలిగి ఉంది. పూర్తి తయారీ యూనిట్‌ను కలిగి ఉన్న మొదటి భారతీయ ఇన్నర్ వేర్ కంపెనీ ఇది.

## న్యూరోపతి నొప్పి మనిషి జీవనశైలిపై ప్రభావం

హైదరాబాద్, మేజర్అ న్యూస్: అపోలో హాస్పిటల్ డాక్టర్ శ్రీరామ్ న్యూరోపతిక్ నొప్పి జీవన ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూవుతుందని అపోలో హాస్పిటల్ డాక్టర్ శ్రీరామ్ అన్నారు. ఈ సమస్య శరీరం–మెదడు మధ్య సందేశాలను తీసుకెళ్లే నరాలలో సమస్యగా ప్రారంభమవుతుందన్నారు. ఈ నొప్పి కేంద్ర నాడీ వ్యవస్థ లోపాలు, మధుమేహం ఇతర పరిస్థితుల కారణంగా ఏర్పడుతుందన్నారు. వెన్నుముక, మెదడు భాగాలకు అనుసంధానమైన ప్రాంతంలో ఈ నొప్పి ఎక్కువగా కనిపిస్తుందన్నారు. ఈ నొప్పి చాలా తీవ్రంగా ఉంటుందని, పొడిచినట్లుగా, కాలినట్లుగా, కాల్చినట్లుగా ఉంటుందని అన్నారు. కొన్ని సార్లు కరెంటు షాక్ కొట్టినట్లు, సూదులతో గుచ్చినట్లు ఉంటుందన్నారు. ఈ నొప్పితో బాధపడేవారిని ముట్టుకున్నా చాలా ఇబ్బందికి గురవుతుంటారన్నారు. దీనినే వైద్యశాస్త్ర పరంగా అలోడినియా అంటారన్నారు. అలడోనియా, హైపరాల్జీసియా అని రెండు రకాలుగా ఇది ఉంటుందని, అలోడినియా సమస్య ఉన్నవారిలో చిన్నపాటి స్పర్శకు ఇబ్బందికి గురవుతారని, జుత్తు దువ్వినా నొప్పిని కలిగి ఉంటారన్నారు. హైపరాల్జిసియాలో అంతర్గతంగా ఉన్న నొప్పిని పెంచుతుందని, చిన్న గాయాలైన తీవ్రమైన నొప్పిని కలిగిస్తుందన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తిమ్మిరి, జలదరింపు, బలహీనత లక్షణాలు ఉంటాయన్నారు. మద్యపానం, మధుమేహం, కేంద్ర నాడీ వ్యవస్థలో తలెత్తే రుగ్మతలు ఇందుకు కారణమని దీనికితోడు కీమోథెరపీ మందులు, గాయం, శస్త్రచికిత్స, కణితుల సైతం నరాల నొప్పికి కారణమవుతాయన్నారు. తగిన విశ్రాంతి తీసుకోవడంతోపాటు వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలన్నారు. ఖచ్చితమైన చికిత్స కోసం వైద్యుడి సలహా ఎంతో మేలని అన్నారు.

## ముజీబ్ హుస్సేనీకి శుభాకాంక్షలు తెలిపిన టీయూడబ్ల్యూజే సభ్యులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ :తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా డాక్టర్ ముజీబ్ హుస్సేనీ ని టీయూడబ్ల్యూజే సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం బి కృాఎష్ణ యాదవ్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కొండల్ రెడ్డి, గవర్నమెంట్ ఐటిఐ సనత్ నగర్ ప్రిన్సిపల్ బుసి రెడ్డి వెంకటరెడ్డి, మహబూబ్నగర్ ఐటిఐ ప్రిన్సిపల్ వేమారెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఫోరం ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లంబు సుధాకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ చాంద్ పాషాలు

## అల్ ఇండియా షెడ్యూల్ కాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ షేక్ పేట కన్వీనర్‌గా వంశీ కృష్ణ



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అల్ ఇండియా షెడ్యూల్ కాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ షేక్ పేట కన్వీనర్ గా వంశీ కృాఎష్ణ ని నియమిస్తూ సొసైటీ హైదరాబాద్ జిల్లా నగర అధ్యక్షులు ఏ.నవీన్ నియామక పత్రం అందించారు. జుబ్లీహిల్స్ లో ఏర్పారు చేసిన కార్యక్రమం లో షేక్ పేట కన్వీనర్ గా వంశీ కృాఎష్ణ ని నియమించినట్టు పేర్కొన్నారు. వంశీ కృాఎష్ణ షేక్ పేట లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి అభినందనలు అందుకున్నారని, అల్ ఇండియా షెడ్యూల్ కాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆద్వర్యం లో కూడా సేవ కార్యక్రమాలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమం లో ప్రతినిధులు జిఎస్ సంతోష్, వైస్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ, కోశాధికారి శ్రీనివాస్, యూత్ వింగ్ ఇంచార్జ్ విశాల్, సనత్ నగర్ కన్వీనర్ రాజు, జుబ్లీహిల్స్ వైస్ ప్రెసిడెంట్ కెవిఎస్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లాల్ దర్వాజా మహంకాళి దేవస్థానంలో నిధుల గోల్‌మాల్‌పై సమగ్ర విచారణ జరిపించండి

### డివ్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఫోర్ మెన్ చైర్ పర్సన్స్ వినతి



చార్మినార్, మేజర్ న్యూస్:పాతబస్తీ లాల్ దర్వాజా మహంకాళి ఆలయంలో జరుగుతున్న ఆలయ ఆదాయ వ్యయాలలో గోల్మాల్ లెక్కలపై సమగ్ర విచారణ జరిపించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆ ఆలయ ఫోర్ మెన్ కమిటీ చైర్పర్సన్ శివ కుమార్ యాదవ్, బద్రీనాథ్ గౌడ్, పి సురేందర్ ముదిరాజ్, పోసాని సదానంద్, పని ప్రభు సుధాకర్ శ్రీకాంత్ గౌడ్ బద్రీనాథ్ తదితరులు కోరారు ఈ మేరకు డివ్యూటీ సీఎంకు వారు వినతి పత్రం అందజేశారు. లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి ఆలయంలో జరుగుతున్న పరిణామాలను వివరించి ఆలయ ఆదాయం కేవలం 2 లక్షలు మాత్రమే అని అఫిడవిట్ సమర్పించిన వివరాలపై సమగ్ర విచారణ జరిపి ప్రత్యేక అధికారి హయాంలో బోనాల జాతరను జరిపించాల్సిందిగా వారు కోరారు. ఈ సందర్భంగా డివ్యూటీ సీఎం విక్రమార్కకు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 33వసంతంలోకి మయూరి ఆర్ట్స్...



ముసీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో 177 బాలలచే 77నిమిషాల్లో 17గ్రూప్స్ 7కేటగిరీల్లో చేసిన సంప్రదాయ నృత్యాలు రవీంద్రభారతిలో సందడి చేసాయి. రాధా , సాయిప్రియ,దత్తు ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. సంస్థ 32యేళ్ళుపూర్తిచేసుకుని 33లోకి అడుగిడిందని రాధా పేర్కొన్నారు. బాలలతో పాటు గురువులు కూడా నృత్యం చేసి కనువిందు చేసారు. నటరాజు–నీతూ,బింగినరేందర్ గౌడ్, పండిట్ అంజిబాబు, గంగాధర్, విజయ్‌లు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్నారు. ప్లాటినమ్ బుక్ ఆఫ్‌రికార్డ్సు(70నిమిషాల్లో టార్గెట్‌పూర్తి), ఇండియన్‌నేషనల్ ఐకాన్ అవార్డ్సు ప్రదానం చేసారు.బాలలు, గురువులకు ప్లాటినమ్ రికార్డును ప్రదానం చేసారు.



# రియల్ ఎస్టేట్ రంగానికి అనువైన ప్రాంతం హైదరాబాద్

**● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ● టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్ పో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి, ● టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్‌పో నాలుగో ఎడిషన్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రియల్ ఎస్టేట్ రంగానికి అనువైన ప్రదేశం హైదరాబాద్ నగరమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని హైటెక్స్ లో టైమ్స్ అఫ్ ఇండియా గ్రూప్స్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ ఎక్స్ పో ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ సొంతిల్లు కొనుగోలు చేయాలని చాలా మందికి ఒక కల ఉంటుంది. మధ్యతరగతి నుంచి సంపన్నుల వరకు అందరూ తమ తమ స్థాయిని బట్టి సొంతిళ్లు కొంటారు. అయితే, ఏ ప్రాంతంలో కొనుగోలు చేయాలి? ఏ బ్యాంకులో ఎలా రుణాలు పొందాలి? అనే విషయాల్లో చాలా మందికి సందిగ్ధాలు ఉంటాయి. ఆ సందేశాలను నివృత్తి చేసుకునేందుకు, మంచి ఇల్లు కొనడంలో సాయం చేసేందుకు టైమ్స్ హోమ్ హంట్ ఎక్స్పో ఒక మంచి వేదిక అని పేర్కొన్నారు. 40 మంది ప్రముఖ బిల్డర్స్,100కి పైగా ప్రాజెక్టులు ఇందులో పాల్గొనడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 6 నెలలు,పూర్తి మూడు నెలలు ఎన్నికల కోడ్ ఉండే,ఎన్నికల కోడ్ కారణంగా ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేదు,ఇప్పుడు పూర్తిస్థాయిలో అభివృద్ధిపై దృష్టి సారిస్తామన్నారు .హైదరాబాద్ నగరం తో అమరావ తి ని, పోల్చితే హైదరాబాద్ స్థానం దానికి ఉంది తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నా..,హైదరాబాద్ అభివృద్ధి విషయంలో ట్రిబుల్ ఆర్,రిజినల్ రింగ్ రోడ్, మెట్రో, మూసీ నదిపై పై సీఎం ఫోకస్ చేశారు అని తెలిపారు. రిజిస్ట్రేషన్ విషయంలో కంపెనీలు ఇచ్చేసూచనలు పరిగణలోకి తీసుకుంటాం,రెండు రోజుల్లో ఈ అంశాలపై చర్చిస్తాం.పక్కరాష్ట్రంలో వేరే ప్రభుత్వం ఏర్పాటు అయింది.,తెలంగాణ రాష్ట్రంలో ఏదో జరుగుతుందని అపోహ వద్దు, బిల్డర్స్ కు న్యాయమైన అన్ని అంశాల్లో సపోర్ట్ చేస్తాం ,పేదవాడికి మంచి చేసే పనులకు సహకరిస్తాం అని స్పష్టం చేశారు. రియల్ ఎస్టేట్ రంగానికి హైదరాబాద్ నగరం అన్ని విధాలుగా అనుకూల ప్రదేశం అని కంపెనీల ప్రతినిధులు చెప్తున్నారు. పాలసీల విషయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నారెడ్కో తెలంగాణ అధ్యక్షులు సునీల్ చంద్ర రెడ్డి,సీఐఐ ఛైర్మన్ ఇండి యన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్, తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ ఆప్టిమల్ మీడియా సొల్యూషన్స్ హెడ్ (ఎ టైమ్స్ గ్రూప్ కంపెనీ,వి.శరత్ కుమార్, క్రెడాయ్ హైదరా బాద్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆ నిధుల నుంచి 30 శాతం మాకు ఇప్పించండి

**ఉమ్మడి బోనాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తో వతందారుల భేటీ**



చార్మినార్, మేజర్ న్యూస్: తెలంగాణలో ప్రాశస్త్యమైన మహంకాళి బోనాల పండుగలు కీలకంగా సేవలందించే వృత్తిదారులకు దేవాదాయ శాఖ నుంచి తగిన పారితోషికం ఇప్పించాలని మహంకాళిఉమ్మడి ఆలయాల వృత్తిదారుల సంఘం ప్రతినిధులు శనివారం భాగ్యనగర్ ఉమ్మడి బోనాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహంకాళి ఆలయాల ఉమ్మడి బోనాల వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు నర్సింగరావు మాట్లాడుతూ... ఆయా ఆలయాలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో కనీసం 30 శాతం వృత్తిదారులకు పారితోషికంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. వృత్తిదారులందరికీ యూనిఫామ్ అందించాలని కోరారు. ఆయా ఆలయాల్లో ఏళ్ల తరబడి నుంచి సేవలందిస్తున్న వృత్తిదారులకు దేవాదాయ శాఖ నుంచి గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. మహంకాళి బోనాల కమిటీ సమావేశాలకు వృత్తిదారుల ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని కోరారు. బోనాల ఉత్సవ ఏర్పాట్లపై ప్రభుత్వం నిర్వహించే సమావేశాలకు వృత్తి దారుల సంఘం ప్రతినిధులను కూడా ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించే బోనాల పండుగకు సంప్రదాయ వృత్తిదారులకు సైతం భాగస్వామ్యం కల్పించాలని కోరారు. బోనాల ఉత్సవ వేడుకల్లో రాజకీయ ప్రమేయాన్ని తగ్గించి వృత్తిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తరతరాల నుంచి అనువంశికంగా ఆయా ఆలయాల్లో పనిచేస్తున్న వృత్తిదారులు వతిదారులకు గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. వృత్తిదారుల సమస్యలను సావకాశంగా చర్చించిన ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తగిన న్యాయం చేకూరుస్తానని హామీ ఇచ్చారు. బోనాల వేడుకలు నిర్వహించే ఆలయాల్లో వృత్తిదారులకు పారితోషికం తో పాటు యూనిఫామ్ తగిన గుర్తింపు గౌరవం లభించేలా చొరవ తీసుకుంటానని తెలిపారు.

# హాస్పిటల్ నిర్మానానికి 200 గజాల ప్రభుత్వ స్థలం కేటాయించాలి

**షేక్ పేట తహసీల్దార్‌కి వినతి పత్రం అందించిన ఇందిరానగర్ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మోహన్ యాదవ్**

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జవహర్ కాలనీ హాస్పిటల్ నిర్మాణం కొరకు 200 గజాల ప్రభుత్వ స్థలం కేటాయిస్తే అందరం కలిసి నిర్మాణం చేపడతామని ఇందిరానగర్ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మోహన్ యాదవ్ తో కూడిన బృందం షేక్ పేట తహసీల్దార్ కి వినతి పత్రం అందించారు. శనివారం షేక్ పేట తహసీల్దార్ నీ కలిసి సమస్య వివరంగా మోకన్ యాదవ్ వివరించారు. ఈ సందర్భంగా మోహన్ యాదవ్ మాట్లాడుతూ జుబ్లీహిల్స్ డివిజన్ జవహర్ నగర్ కాలనీ లో ఉన్న యూపీహెచ్సి ప్రభుత్వ హాస్పిటల్ గత 10 ఏళ్లగా అద్దె భవనం లో నడిపిస్తున్నారనీ, ఇంటి ఓనర్ భవనం ఖాళీ చెయ్యమని అంటున్నారనీ, ఇందిననగర్, శ్రీ కృష్ణ నగర్, దుర్గా భవానీ నగర్, జవహర్ కాలనీ చెందిన సుమారు 50 వేల మంది పేద రోగులు కు హాస్పిటల్ అందుబాటులో ఉంద న్నారు. ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణం కొరకు 200 గజాల ప్రభుత్వ స్థలం కేటాయిస్తే అంధరం కలిసి నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.

# దుర్భరమైన చెత్తను తొలగింపుపై ఎస్ ఎఫ్‌ఏలకు ఆటలు నిర్వహోహించిన కార్పొరేటర్

ఆల్వాల్, మేజర్ న్యూస్ :ఆల్వాల్ జి. హెచ్. ఎమ్. సి., పరిధిలో ఉన్న ఎమ్ ఈ. ఎస్. కాలనీ లోని చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన పాయింట్ల వద్ద చెత్త తొలగింపు పై ఎస్. ఎఫ్. ఏ., లు వెంకటేష్, భాస్కర్, విష్ణు, కన్నగౌడ్, గిరి తదితరులకు అవగాహన కల్పించేందుకు శనివారం కార్పొరేటర్ చింతల విజయ శాంతి సమక్షంలో వినూత్న ఆటలను నిర్వహించారు. అనంతరం పద్మ కు మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజా శేఖర్ రెడ్డి చేతులమీదుగా సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు.



# సినీ సంగీత విభావరి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాగరాగిని సాహితీ కల్చరల్ సంస్థ ఆధ్వర్యం లో శ్రీ శ్రీ వర్ధంతి సభ నిర్వహించారు.నేను సైతం శ్రీశ్రీ సినీ గీత విభావరి త్యాగరాయ గానసభలో నిర్వహించారు. ఎం వీ రమణ కుమారి ఎం ఆర్ శశిరేఖ కే.హిమజ విజయ్ కుమార్ ఖాసీమ్ ప్రభాకర్ రావు అంబాదాస్ పాటలను ఆలాపించారు.డాక్టేట్ వీడీ రాజగోపాల్ కళా జనార్ధన మూర్తి అతిథులుగా పాల్గొన్నారు.ఎం వీ రమణ కుమారి ఎం వీ సుబ్బలక్ష్మి సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు.కమల పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. కాప్రా డివిజన్ అరుణ్ కాలనీ,వినాయక్ నగర్ కాలనీ , సి యస్ నగర్ కాలనీలలో ఉప్పల్ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి , కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి లు భూగర్భ డ్రైనేజీ పనులకు భూమి పూజ నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో జల మండలి అధికారులు సతీష్ , రోహిత్ ,జవాన్ జి కృష్ణ శానిటేషన్ సిబ్బంది , అరుణ్ కాలనీ,వినాయక్ నగర్ కాలనీ , సి యస్ నగర్ కాలనీల వాసులు , కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు .

## పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న ఆల్వాల్ పోలీసులు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్, మచ్చబొల్లారం లో ఆటోల్లో అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్న 28 క్వింటాల్ల బియ్యాన్ని ఆల్వాల్ పోలీసులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఒకరు పారిపోయారాని తెలిపారు.ఆటోల్లో ఉన్న ప్రభుత్వం ప్రజావ్యవస్థ పంపిణిద్వారా ప్రజలకు అందిస్తున్న బియ్యాన్ని తక్కువధరకు కొనుగోలుచేసి ఎక్కువ ధరకు అమ్మాలని చూస్తున్నారని వివరించారు. ఆటోలను సిజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తామని తెలిపారు. అంతే కాదు పి. డి. ఎస్. బియ్యాన్ని అక్రమ రవాణా చెయ్యాలని చూచినా, నిల్వయుంచినా చట్ట ప్రకారం కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించారు.

## హర్యానా రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన సికింద్రాబాద్ బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ను హర్యానా రాజ్ భవన్ లో కలిసిన సికింద్రాబాద్ అసెంబీ నియోజకవర్గ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. నాయకులను ఆహ్వానించి కుటుంబం యొక్క యోగక్షేమం కనుక్కొని భోజన సదుపాయం మరియు కురుక్షేత్ర దేవాలయం దర్శనం చేయించి నియోజకవర్గ నాయకులకు జ్ఞాపికలను అందజేశారు. గవర్నర్‌ను కలిసిన వారిలో పి. రవి ప్రసాద్ గౌడ్,కందాడి నాగేష్ రడెడ్డి, కనకట్ల హరి, ప్రభుగుప్త, దత్తు, అంబాల రాజు, మధ్యర్ల శ్యాంసుందర్, ఆకుల సంపత్, బైరి సురేష్, వినయ్ కుమార్ గుప్తా, డాక్టర్ కిషోర్ గౌడ్, సంజయ్, నర్సింగ్ గౌడ్, ప్రమోద్, తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.